

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.


సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 460 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 29 జూన్ 2025 | వెల : 4/-

# కాంగ్రెస్‌లో వర్గపోరు?

- తలనొప్పిగా మారుతున్న గొడవలు
- అన్ని పార్టీలు స్థానిక సంస్థలకు సమాయత్తమవుతున్నాయి
- అయితే అధికార పార్టీలో మాత్రం ఈ ఎన్నికలు గుబులు పుట్టిస్తున్నాయి
- తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత బీఆర్ఎస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలు హస్తం గూటికి చేరారు
- ఆ నియోజకవర్గాల్లో ఇప్పుడు వర్గపోరు నడుస్తోంది.
- ఈ దిశగా వచ్చే పంచాయతీ ఎన్నికల్లో తమ వ్యూహాలు, తమ బలంతో ఎక్కువ పంచాయతీలు గెల్చుకుని సత్తా చాటాలని చూస్తున్నారు



**హైదరాబాద్**

పంచాయతీ ఎన్నికలు సెప్టెంబర్ 30వ తేదీలోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అన్ని పార్టీలు స్థానిక సంస్థలకు సమాయత్తమవుతున్నాయి. అయితే అధికార పార్టీలో మాత్రం ఈ ఎన్నికలు గుబులు పుట్టిస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత బీఆర్ఎస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలు హస్తం గూటికి చేరారు. ఆ నియోజకవర్గాల్లో ఇప్పుడు వర్గపోరు నడుస్తోంది. తామే ఒరిజనల్ కాంగ్రెస్ అని, వచ్చిన వారు వలస కాంగ్రెస్ నేతలు అన్న బేధాప్రాయాన్ని పాత కాంగ్రెస్ నేతలు తెస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పట్టు నిలుపుకోవడానికి అటు వలస నేతలు, ఇటు ఒరిజినల్ నేతలు ఇప్పటి నుంచే పార్టీ పెద్దలపై తమ వారికే అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలా రెండు వర్గాల నుంచి వస్తోన్న డిమాండ్లతో హస్తం పెద్దలు తలలు పట్టుకుంటున్నారు. ఈ గొడవలు ఇలానే ముదిరితే పంచాయతీ ఎన్నికల్లో గెలుపుపై ప్రభావం చూపుతాయని ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఈ వర్గ పోరులో ఉన్నసమస్య ఏంటంటే పార్టీలోకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఈ ఎన్నికల్లో తమ బలం చూపించడం ద్వారా హైకమాండ్ మనసు గెల్చుకోవడం,తద్వారా తమ రాజకీయ భవిష్యతుకు మరిన్ని పెద్ద అవకాశాలు సృష్టించుకోవచ్చని ఆలోచిస్తున్నారు. ఈ దిశగా వచ్చే పంచాయతీ ఎన్నికల్లో తమ వ్యూహాలు, తమ బలంతో ఎక్కువ పంచాయతీలు గెల్చుకుని సత్తా చాటాలని చూస్తున్నారు. ఇక ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేతిలో దురదృష్టవశాత్తు శాసనసభ ఎన్నికల్లో ఓడిపోయినా, తమ ప్రభుత్వం అధికారంలో ఉందన్న ఆనందంలో ఓడిపోయిన అభ్యర్థులు ఉన్నారు. ఆ ఆనందానికి గండి కొడతూ, తమపైన గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడంతో పాత నేతలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఈ చేరికలు



## ఐఎస్ఎస్ నుంచి శుభాంశు వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోదీ

- శుభాంశు శుక్లాకు ప్రధాని మోదీ దశుభాకాంక్షలు
- అక్కడ మిషన్ విజయవంతం కావాలి
- భవిష్యత్‌లో శుభాంశు శుక్లా మరిన్ని విజయాలు సాధించాలి



## రా చీఫ్‌గా పరాగ్ జైన్

- ప్రస్తుత 'రా' చీఫ్ రవి సిన్హా పదవీకాలం జూన్ 30వ తేదీతో ముగియనుంది.
- జూలై 1న పరాగ్ జైన్ కొత్త చీఫ్‌గా బాధ్యతలు చేపడతారు
- పస్తుతం ఆయన ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్ అధిపతిగా సేవలందిస్తున్నారు.

## దేశంలోనే తొలి డిజిటల్ హైవే

- నిబంధనలు ఉల్లంఘిస్తే క్షణాల్లో చలాన్!
- మున్ముందు ఇవి స్మార్ట్‌రూపు సంతరించుకోబోతున్నాయి

# ఆటంకాలు అధిగమించి అభివృద్ధి చేస్తాం

- అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమే
- కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయి
- 3 లేయర్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని విభజించాలనుకున్నాం
- రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి
- కాలుష్యం కారణంగా నేడు దిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది
- చెరువుల్లో అక్రమ నిర్మాణాలను



**హైదరాబాద్**

ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని, కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం ప్రసంగించారు. " హైదరాబాద్ ప్రజల దాహర్తిని తీర్చేందుకు పి.జనార్ధన్‌రెడ్డి (పీజేఆర్) చేసిన కృషి మరువలేనిది. ఆయన పోరాటాల వల్లే హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి జలాలు వచ్చాయి. ఎప్పుడు పిలిచినా పలికే పేదల నాయకుడిగా ఎంతో గొప్ప పేరు సంపాదించారు. హైదరాబాద్ దోమలగూడలోని పీజేఆర్ ఇల్లు ఒక జనతా - మిగతా3లో



## కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారు

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్ట్‌లకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదు
- కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారు
- భారీ వాహనాలను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారు

**హైదరాబాద్**

పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న - మిగతా3లో

# హలో నిరుద్యోగి.. ఛలో సెక్రటేరియట్!

- ఛలో సెక్రటేరియల్ పోస్టర్‌ను హరీష్ రావు విడుదల
- బీఆర్ఎస్ హయంలో 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దక్కేలా కేసీఆర్ చొరవ తీసుకున్నారు
- కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న జాబ్ క్యాలెండర్ లో ఒక్క నోటిఫికేషన్ విడుదల చేయడం లేదని నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారు.



# దేశంలోనే తొలి డిజిటల్ హైవే

**ఇంటర్నెట్ డెస్క్:** జాతీయ రహదారుల రూపు మారుతోంది. వాహనదారులు రయ్ రయ్‌మని దూసుకెళ్లేలా సువిశాలమైన రోడ్లు అందుబాటులోకి వచ్చాయి. మున్ముందు ఇవి స్మార్ట్‌రూపు సంతరించుకోబోతున్నాయి. తాజాగా దిల్లీ–గురుగ్రామ్‌ను కలిపే ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేపై ఏఐ సాయంతో పనిచేసే అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అందుబాటులోకి తెచ్చారు. దీన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని కేంద్రం భావిస్తోంది. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ ఏటీఎంఎస్ రూపుదిద్దుకుంది. ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ దీన్ని అభివృద్ధి చేసింది. దీన్ని అమలు చేసే బాధ్యత ఎన్‌హెచ్‌ఏఐ చూస్తుంది. ద్వారకా ఎక్స్‌ప్రెస్ హైవేతో పాటు ఎన్‌హెచ్–48పై 28 కిలోమీటర్ల మేర అత్యాధునిక నిఘా వ్యవస్థను జోడించారు. మొత్తంగా 56.46 కిలోమీటర్ల మేర రహదారిపై ఈ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారు. తద్వారా దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత స్మార్ట్ ట్రాఫిక్ సిస్టమ్ కలిగిన డిజిటల్ హైవేగా ఈ రహదారి గుర్తింపు పొందింది. ట్రాఫిక్ మానిటరింగ్, ప్రమాదాల గుర్తింపు ఈ వ్యవస్థ ముఖ్య ఉద్దేశం.



**ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే..**

ఈ రహదారిపై సీటు బెల్టు ధరించకుండా ప్రయాణిస్తే అత్యాధునిక కెమెరాలు ఠక్కున పట్టేస్తాయి. ట్రిపుల్ రైడింగ్, పరిమితికి మించిన వేగం వంటి 14 రకాల ట్రాఫిక్ ఉల్లంఘనలను ఈ ఏటీఎంఎస్ వ్యవస్థ పసిగడుతుంది.

ఈ అత్యాధునిక వ్యవస్థకు NIC ఇ–చలాన్ పోర్టల్ కూడా అనుసంధానమై ఉంటుంది. ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత పోలీసు అధికారులకు ఆ సమాచారం చేరవేస్తుంది.

రోడ్డు భద్రతపై ఎన్‌హెచ్‌ఏఐ అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది. ఏటీఎంఎస్ ద్వారా రోడ్డు వినియోగం, రహదారి భద్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించనున్నారు.

ఈ రహదారిపై ఒక్కో కిలోమీటర్‌కి ఒకటి చొప్పున మొత్తం 110 హై రిజల్యూషన్ పీటీజడ్ కెమెరాలను అమర్చారు. ఇవి 24 గంటలూ రహదారిపై నిఘా ఉంచుతాయి.

ఏటీఎంఎస్ అనేది ఐదు రకాల వ్యవస్థలు ఉంటాయి. ట్రాఫిక్ మానిటరింగ్, ప్రమాదాల వీడియోల చిత్రీకరణ, వాహన వేగం, వివిధ సందేశాలతో కూడిన సైన్ బోర్డులు, సెంట్రల్ కంట్రోల్ రూమ్ వంటివి ఇందులో ఇమిడి ఉంటాయి.

ఇందులోని కమాండ్ సెంటర్ అనేది డిజిటల్ బ్రెయిన్‌గా వ్యవహరిస్తుంది. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే స్థానిక, జాతీయ రహదారి సిబ్బందికి సమాచారం అందిస్తుంది. దట్టమైన పొగమంచు ఏర్పడడం, రహదారిపై అడ్డంకులు ఏర్పడినప్పుడు, రహదారులపైకి జంతువుల ప్రవేశించినప్పుడు సంబంధిత సిబ్బందిని అప్రమత్తం చేస్తుంది.

ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేపై అమలు చేసిన ఈ ఆటోమేటెడ్ వ్యవస్థను దేశవ్యాప్తంగా అన్ని జాతీయ రహదారులపై అమలు చేయాలని కేంద్రం యోచిస్తోంది. అదే జరిగితే మన జాతీయ రహదారులు మరింత ఆధునికతను సంతరించుకోనున్నాయి.

# బయో ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటు ఇక మరింత ఈజీ

**ఇంటర్నెట్ డెస్క్:** దేశంలో బయో ఎనర్జీ విస్తరణకు మరింత ఊతమిచ్చేలా వేగంగా చర్యలు చేపడుతున్నారు. కొత్త, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ శనివారం దీనికి సంబంధించి సవరించిన మార్గదర్శకాలను ప్రకటించింది. మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన పనితీరు ఆధారిత పర్యావరణ వ్యవస్థను సృష్టించడమే లక్ష్యంగా కొత్త సవరణలను తీసుకొచ్చారు. జాతీయ బయోఎనర్జీ కార్యక్రమం కింద వ్యర్థాల నుండి శక్తి ని ఉత్పత్తి చేసే కార్యక్రమానికి ఇవి ఎంతో సహకరిస్తాయి. కొత్తగా తెచ్చిన సవరణలు వల్ల ఉపయోగం ఏంటంటే, ఈ ఫ్లాంట్స్ పెట్టాలనుకునే వాళ్లకి ఫ్రేమ్‌వర్క్ ప్రక్రియ సులభతరమవుతుంది. ఈ ప్రాజెక్టులు పెట్టడానికి కావలసిన ఆర్థిక సహాయాన్ని వేగంగా అందిస్తారు. ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థలకు, ముఖ్యంగా సూక్ష్మ, చిన్న ఇంకా మధ్య తరహా సంస్థలకు ఫ్రెండ్లీ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ క్రియేట్ చేయడమే దీని ప్రధాన లక్ష్యం.

అంతేకాక, ఈ సవరించిన మార్గదర్శకాలు, ఫ్లాంట్ల ఏర్పాటుకు డాక్యుమెంటేషన్ వర్క్‌ని బాగా తగ్గిస్థాయి. తద్వారా ఫ్లాంట్ల ఏర్పాటుకు అనుమతులు త్వరితగతిన వస్తాయి. కంప్రెస్డ్ బయోగ్యాస్ బయోగ్యాస్, విద్యుత్ ఉత్పత్తిని మెరుగుపరచడానికి ఈ సవరణలు వీలు కల్పిస్తాయి. తద్వారా 2070 నాటికి నికర–సున్నా ఉద్గారాలను సాధించాలనే భారతదేశ లక్ష్యం చేరుకునేందుకు మార్గం సుగమం అవుతుంది. బయో ఎనర్జీ అనేది జీవ సంబంధమైన (బయోమాస్) పదార్థాల నుండి ఉత్పత్తి అయ్యే శక్తి. ఇది పునరుత్పాదక శక్తి వనరు, ఇది మొక్కలు, చెట్లు, వ్యవసాయ వ్యర్థాలు, జంతు వ్యర్థాలు, ఇంకా ఇతర సేంద్రీయ పదార్థాల నుండి తయారవుతుంది. ఆయా పదార్థాలను దహనం, లేదా ఇతర ప్రక్రియల ద్వారా శక్తిగా మార్చవచ్చు.



**బయో ఎనర్జీ రకాలు:**

బయోఫ్యూయల్స్: బయోఎథనాల్, బయోడీజిల్ వంటివి, ఇవి రవాణా కోసం ఉపయోగించబడతాయి.

బయోగ్యాస్: సేంద్రీయ వ్యర్థాల నుండి ఉత్పత్తి అయ్యే మీథేన్ వాయువు, వంట ఇంకా విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగపడుతుంది.

బయోమాస్ ఎనర్జీ: చెక్క, వ్యవసాయ అవశేషాలు, లేదా ఇతర సేంద్రీయ పదార్థాలను దహనం చేసి వేడి లేదా విద్యుత్ ఉత్పత్తి చేయడం.

ప్రయోజనాలు:

పునరుత్పాదకం మరియు పర్యావరణ అనుకూలమైనది.

ఫాసిల్ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది.

వ్యర్థాలను ఉపయోగించడం ద్వారా వ్యర్థ నిర్వహణకు సహాయపడుతుంది.

**ఉదాహరణలు:**

చెరకు నుండి బయోఎథనాల్ తయారీ.

గోబర్ గ్యాస్ ప్లాంట్ల ద్వారా బయోగ్యాస్ ఉత్పత్తి.

# 20 ఏళ్ల తర్వాత థాక్రే బ్రదర్స్ రీయూనియన్.. దేనికి సంకేతం?

మహారాష్ట్ర రాజకీయాల్లో త్వరలో కీలక పరిణామం చోటు చేసుకోబోతోందా?. రాజకీయంగా తీవ్ర విభేదాలతో రెండు దశాబ్దాలపాటు దూరంగా ఉన్న సోదరులు ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే.. ఒకే వేదికను పంచుకోబోతుండడమే ఇందుక కారణం. ఈ బ్రదర్స్ రీయూనియన్‌పై ఇప్పుడు మరాఠానాట ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) కింద త్రిభాషా సూత్రం అమలులో భాగంగా.. పాఠశాలల్లో హిందీని తప్పనిసరి చేయడాన్ని నిరసిస్తూ విపక్షాలు జులై 5వ తేదీన నిరసనకు పిలుపు ఇచ్చాయి. ఈ కార్యక్రమానికి శివసేన ఉద్ధవ్ థాక్రే వర్గం(యూబీటీ), మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన (ఎంఎన్ఎస్) అధినేతలు మద్దతు ఇవ్వబోతున్నారు. ఈ విషయాన్ని 'ఎక్స్' పోస్టులో శివసేన (యూబీటీ)ఎంపీ, ప్రతినిధి సంజయ్ రౌత్ తెలియజేశారు. తొలుత ఈ రెండు పార్టీలు ఈ అంశంపై వేర్వేరుగా నిరసనలను చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఆ తరువాత ఇద్దరు నేతలు మరాఠీల ప్రయోజనం కోసం వేర్వేరు నిరసనలు నిర్వహించడం సముచితం కాదని గ్రహించి,



నిరసన ప్రదర్శనలను సంయుక్తంగా నిర్వహించాలని ప్రతిపాదించారు. మహారాష్ట్ర సర్కారు మరాఠీ , ఇంగ్లీష్–మీడియం పాఠశాలల్లో ఒకటి నుండి ఐదు తరగతుల వరకు హిందీని తప్పనిసరి మూడవ భాషగా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. దీనిపై పలు వర్గాల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాక్రే సోదరుడు శ్రీకాంత్ థాక్రే తనయుడే రాజ్ థాక్రే. శ్రీకాంత్ థాక్రే రాజకీయాల్లో క్రియాశీలకంగా లేనప్పటికీ.. ఆయన తనయుడు రాజ్ థాక్రే.. బాల్ థాక్రే వారపత్రిక మార్మిక్లో కార్టూనిస్ట్‌గా పనిచేశాడు. అక్కడి నుంచే ఆయన రాజకీయ ప్రస్థానానికి పునాది పడింది. అయితే.. 90వ దశకంలో శివసేనలో రాజ్ థాక్రేకు మంచి ప్రజాదరణ ఉండేది. పార్టీ శ్రేణులు, బాల్ థాక్రే అభిమానులు రాజ్‌నే వారసుడిగా భావించేవారు. కానీ 2003లో బాల్ థాక్రే తన కుమారుడు ఉద్ధవ్‌ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించాడు. దీంతో రాజ్ అసంతృప్తికి లోనయ్యారు. తదనంతర పరిణామాలతో.. 2006లో శివసేనను విడిచిపెట్టి మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన అనే కొత్త పార్టీ స్థాపించారు. అప్పటి నుంచి ఈ సోదరుల మధ్య రాజకీయంగా తీవ్ర విభేదాలు కొనసాగాయి. దాదాపు 20 ఏళ్ల విరామం తర్వాత వీరిద్దరూ ఒకే సమస్యపై రాజకీయ వేదికను పంచుకోవాలనుకోవడం.. మహారాష్ట్ర రాజకీయాల్లో ఒక కీలక మలుపుగా భావిస్తున్నారు. ఇది తాత్కాలిక ఐక్యతా? లేక శివసేన పునఃఏకీకరణకు సంకేతమా?.. బీజేపీ రాజకీయంపై ఇది ఎలాంటి ప్రభావం చూపించబోతోందో?.. అంటూ మహారాష్ట్రలో జోరుగా చర్చ నడుస్తోంది.

# ఎయిరిండియా ప్రమాదం: డీఎన్ఏ పరీక్షలు పూర్తి.. మృతుల సంఖ్య 260

ఇంటర్నెట్ డెస్క్: అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి సంబంధించి మృతదేహాల గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యింది. డీఎన్ఏ పరీక్షల ద్వారా ఆఖరి మృతదేహాన్ని గుర్తించి, కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో మృతుల సంఖ్యను 260గా తేల్చారు. విమానంలోని 241 మంది సహా మొత్తం 270 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తొలుత అంచనా వేసినప్పటికీ.. చివరకు 260గా నిర్ధరించారు. జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ తీసుకున్న కాసేపటికే ఓ వైద్యకళాశాల వసతిగృహంపై కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో విమానంలో ఒకరు మినహా మిగతా 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఘటనాస్థలంలో ఉన్న పలువురూ మృతి చెందారు. శరీరాలు గుర్తుపట్టరాని విధంగా మారడంతో.. అధికారులు డీఎన్ఏ పరీక్షలు నిర్వహించారు. దాదాపు రెండు వారాల తర్వాత ఈ ప్రక్రియ కొలిక్కి వచ్చింది. "విమాన ప్రమాదానికి సంబంధించి ఆఖరి మృతదేహానికి డీఎన్ఏ మ్యాచింగ్ పూర్తయ్యింది. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించాం" అని అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.రాకేశ్ జోషి తెలిపారు. దీంతో మొత్తం మృతుల సంఖ్య 260కి చేరినట్లు వెల్లడించారు. అందరి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు చెప్పారు. గాయాలపాలైన మరో ముగ్గురు ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఎయిరిండియా ప్రమాదం.. దర్యాప్తు అధికారికి 'ఎక్స్' కేటగిరీ భద్రత వాస్తవానికి ఈ నెల 23 నాటికే 259 మంది మృతదేహాలను అధికారులు గుర్తించారు. 241 మంది విమాన ప్రయాణికుల మృతదేహాల్లో ఒకదాన్ని డీఎన్ఏ మ్యాచింగ్ కోసం పెండింగ్‌లో ఉంచారు. శుక్రవారం ఆఖరి మృతదేహం గుర్తింపును నిర్ధరించినట్లు తెలిపారు. 260 మంది మృతుల్లో 200 మంది భారతీయులు, 52 మంది బ్రిటిష్ పౌరులు, ఏడుగురు పోర్చుగల్ జాతీయులు, ఒకరు కెనడియన్ ఉన్నట్లు చెప్పారు.



"విమాన ప్రమాదంలో మృతదేహాలు గుర్తుపట్టరాని విధంగా మారాయి. ఎక్కువ సంఖ్యలో మృతులను గుర్తించాల్సి రావడంతో.. డీఎన్ఏ పరీక్షల ప్రక్రియ సంక్లిష్టంగా మారింది. ఇటువంటి సందర్భాల్లో మృతుల డీఎన్ఏను వారి కుటుంబ సభ్యుల నమూనాలతో సరిపోల్చేందుకు నెలల సమయం పడుతుంది. కానీ, ఈ కేసులో దాదాపు రెండు వారాల్లోనే పూర్తయ్యింది" అని ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది.

## ఐఎస్ఎస్ నుంచి శుభాంశు.. వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోదీ




**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)లో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా ఖ్యాతి పొందిన శుభాంశు శుక్లాతో ప్రధాని నరేంద్ర మోదీ ముచ్చటించారు. శనివారం, జూన్ 28) ఐఎస్ఎస్‌లో ఉన్న శుభాంశు శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ విషయాన్ని ప్రధానమంత్రి కార్యాలయం 'ఎక్స్' లో పోస్ట్ చేసింది. శుభాంశు శుక్లాకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలిపారని, అక్కడ మిషన్ విజయవంతం కావాలని, భవిష్యత్‌లో శుభాంశు శుక్లా మరిన్ని విజయాలు సాధించాలని ప్రధాని మోదీ ఆకాంక్షించినట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు శుభాంశుతో మోదీ మాట్లాడుతున్న ఫోటోను షేర్ చేసింది పీఎం కార్యాలయం. కాగా, భారత కాలమానం ప్రకారం బుధవారం(జూన్ 25) మధ్యాహ్నం 12 గంటలు దాటి ఒక నిమిషం. అమెరికాలో ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్. పదేపదే వాయిదాల అనంతరం, యాగ్జియం–4 మిషన్ వాణిజ్య మిషన్‌ను వెంట తీసుకుని స్పేస్‌ఎక్స్ ఫాల్కన్–9 రాకెట్ నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లింది. కాసేపటికే యాగ్జియం–4 క్యాప్సూల్ రాకెట్ నుంచి విడివడింది. మొత్తమ్మీద 10 నిమిషాల్లోనే భూమికి 200 కి.మీ. ఎగువ కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశించింది. మిషన్ పైలట్‌గా 140 కోట్ల పై చిలుకు భారతీయుల ఆకాంక్షలను మోసుకుంటూ మన వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్‌గా శుభాంశు శుక్లా సగర్వంగా రోదసిలోకి ప్రవేశించారు. ఫలితంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లిన తొలి భారతీయుడిగా శుభాంశు చరిత్ర సృష్టించారు. అయితే 14 రోజుల పాటు ఇక్కడ పరిశోధనలు చేయనుంది శుభాంశు బృందం.

## రా చీఫ్‌గా పరాగ్ జైన్




న్యూఢిల్లీ: రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ కొత్త చీఫ్‌గా పంజాబ్ క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి పరాగ్ జైన్ నియమితులయ్యారు. ఆయన రెండేళ్ల పాటు పదవీకాలంలో కొనసాగుతారు. ప్రస్తుత 'రా' చీఫ్ రవి సిన్హా పదవీకాలం జూన్ 30వ తేదీతో ముగియనుంది. దీంతో జూలై 1న పరాగ్ జైన్ కొత్త చీఫ్‌గా బాధ్యతలు చేపడతారు. పస్తుతం ఆయన ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్ అధిపతిగా సేవలందిస్తున్నారు. ఇటీవల చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో జైన్ కీలక పాత్ర పోషించారు. పాకిస్థాన్ మిలటరీ కదలికలు, ఉగ్ర స్థావరాలు వంటి కీలక ఇంటెలిజెన్స్ సమాచారం సేకరణలో ఆయన సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు.

**పరాగ్ జైన్ ఎవరు?**

పంజాబ్ క్యాడర్ 1989 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన పరాగ్ జైన్‌కు వ్యూహాత్మక ఇంటెలిజెన్స్ వర్క్, ఫీల్డ్ ఎక్స్‌పీరియన్స్‌లో విశేషానుభవం ఉంది. ప్రస్తుతం 'రా'లో ఆయన రెండవ మోస్ట్ సీనియర్‌గా ఉన్నారు. 'రా'లో 15 ఏళ్లుగా అంకిత సేవలందిస్తూ.. భారతదేశ కౌంటర్ టెర్రరిజం ఆర్కిటెక్చర్‌గా కీలక భూమిక పోషిస్తున్నారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషన్‌లో సైతం పరాగ్ తన వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వహించారు. దీనికి ముందు చండీగఢ్‌లో సీనియర్ సూపరింటెండెంట్‌గా కూడా పని చేశారు. గ్లోబల్ ఇంటెలిజెన్స్ అనుభవం కూడా జైన్‌కు విశేషంగా ఉంది. కెనడాలోని అట్టావాలో ర్యాడికల్ సిక్కు వేర్పాటువాద నెట్‌వర్క్‌ను ట్రాక్ చేయడంలోనూ కీలక పాత్ర పోషించారు. శ్రీలంకలోనూ దౌత్య ప్రతినిధిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది.

## 'మేం కూడా స్నేహితులమే.. మరి మీరు తమిళం నేర్చుకోండి'



**చెన్నై:** హిందీ భాష అనేది ఎవరికీ శత్రువు కాదని, ఆ భాషను స్నేహపూర్వకంగా దక్షిణాది రాష్ట్రాలు చూడాలన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు డీఎంకే ఎంపీ కనిమొళి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. తాము హిందీ నేర్చుకోవడం సంగతిని కాసేపు పక్కన పెట్టి, ఉత్తరాది వారు తమిళం నేర్చుకుంటే బాగుంటుందని కనిమొళి స్పష్టం చేశారు. అలాగైనా తమిళ భాష జాతీయ స్థాయిలో గుర్తింపు ఇచ్చినట్లు అవుతుందని ఆమె పేర్కొన్నారు. 'మేం(తమిళులం) కూడా ఎవరికీ శత్రువులం కాదు.. మేం కూడా స్నేహితులమే. మా భాష కూడా అంతా నేర్చుకోవచ్చు. ప్రత్యేకంగా నార్త్ ఇండియన్స్ తమిళం నేర్చుకంటే బాగుంటుంది' అని అమిత్ షా పేరును ప్రస్తావించకుండానే తనదైన శైలిలో పేర్కొన్నారు. అంతకుముందు అమిత్ షా మాట్లాడుతూ.. హిందీ భాషను దేశంలోని ప్రతీ ఒక్కరు నేర్చుకోవాలన్నారు. హిందీని ఎవరూ శత్రువుగా భావించొద్దని, అది ఏ భాషకు శత్రువు కూడా కాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురాబోతున్న 'త్రిభాషా పాలసీ'లో హిందీని తప్పనిసరి చేయడానికి చూడటాన్ని కొన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇందులో తమిళనాడుతో పాటు పలు రాష్ట్రాలు హిందీ భాషను తమ రాష్ట్రాల్లో రుద్దడాన్ని ఒప్పుకోవడం లేదు. ఈ క్రమంలోనే తమిళనాడు సీఎం స్టాలిన్ సైతం దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తమకు తమిళం ఉండగా హిందీ ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ రాజకీయ దురుద్దేశాలతోనే హిందీని తమిళనాడులో పాతాలని చూస్తున్నారని ఇప్పటికే ఎన్నోసార్లు ధ్వజమెత్తారు. ఇప్పుడు అదే పార్టీకి చెందిన ఎంపీ కనిమొళి సైతం హిందీ భాషను తమ రాష్ట్రంలోకి తీసుకు రావడాన్ని ఖండించారు.

# నగర వాసులకు శుభవార్త..

# ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్

**హైదరాబాద్:** నగర వాసులకు శుభవార్త. ట్రాఫిక్ సమస్య తీరడంతో పాటు ఇంధనం, సమయం ఆదా చేయడానికి నిర్మించిన మరో ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. 1.2 కిలో మీటర్ల మేర ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్ వరకు నిర్మించిన పీజేఆర్) ఫ్లైఓవర్‌ను శనివారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే మాదాపూర్ ప్రాంతం నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుతో పాటు ఫైనాన్షియల్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతానికి వెళ్లడానికి మార్గం సుగమమవుతుంది. ట్రాఫిక్ కష్టాలు తొలగడానికి ఆస్కారం ఏర్పడుతుంది.

**ఫ్లైఓవర్ విశిష్టతలు..**

ఫైనాన్షియల్ డిస్టిక్ట్, మాదాపూర్, శంషాబాద్ వెళ్లేందుకు ట్రాఫిక్ కష్టాలు ఉండవు

శిల్పా లేఔట్ ఫేజ్%-%2 ఫ్లైఓవర్ కాగా.. దీనికి పీజేఆర్ ఫ్లైఓవర్‌గా నామకరణం చేశారు

ప్రాజెక్టు మొత్తం వ్యయం 446.13 కోట్ల అంచనా

ఇందులో ఫేజ్%-%2 ఫ్లైఓవర్ పూర్తి అంచనా వ్యయం రూ.182.72 కోట్లు

ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్ రోడ్డు వరకు 630 మీటర్లు

ఆబ్లిగేటరీ స్పామ్ (స్టీల్) 450 మీటర్లు

త్రీ లేన్, వెడల్పు 24 మీటర్లు

క్యారెట్ వే 6 లైన్ల బై డైవర్షనల్

కొండాపూర్ వైపు డౌన్ ర్యాంప్ రెండు వైపులా 165 మీటర్లు

వెడల్పు 12 మీటర్లు

ఆరు లేన్ల ఫ్లైఓవర్‌గా నిర్మాణం



**ఉపయోగాలు ఇలా..**

మోహిదీపట్నం, మాదాపూర్, జూబ్లీహిల్స్ వైపు నుంచి వచ్చే వాహనాలతో గచ్చిబౌలి జంక్షన్ వద్ద భారీ ట్రాఫిక్ జామ్‌కు ఉపశమనం

ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్ వైపు వాహనాలు అంతరాయం లేకుండా వెళ్లొచ్చు

ఉదయం, సాయంత్రం వేళల్లో హైటెక్‌సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మధ్య మెరుగైన కనెక్టివిటీ

గచ్చిబౌలి జంక్షన్ వద్ద పీక్ అవర్‌లో దాదాపు 10.5 నిమిషాలు ఆదా ట్రిపుల్ ఐటీ జంక్షన్ నుంచి గచ్చిబౌలి జంక్షన్, సైబరాబాద్ నుంచి గచ్చిబౌలి జంక్షన్‌లకు వేగంగా చేరుకునే వీలు గణనీయమైన ఇంధన ఆదా

# కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారు

-మొదటిపేజీ తరువాయి

ప్రాజెక్ట్‌లకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు. శనివారం జూరాల ప్రాజెక్ట్‌ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు సందర్శించారు. ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను, 4,8 గేట్స్ ఐరన్ రోప్‌లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. భారీ వాహనాలను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారని... కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానంగా మరో బ్రిడ్జికి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఉందని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్ట్‌లను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల



ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు. రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రెన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

4 టీఎంసీల నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నింపేలా పనులు చేపడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 90శాతం పూర్తయినా నెట్టెంపాడు పనులను కూడా కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో నెట్టెంపాడుకి రూ.2,753 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. డిసెంబర్ నాటికి వందశాతం పనులు చేసి నెట్టెంపాడు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మక్తల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించామని ప్రకటించారు. ప్రతిపక్షాలు సాగు, నీటి ప్రాజెక్ట్‌లపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. ఇరిగేషన్ శాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

**జూరాల ప్రాజెక్ట్‌పై తప్పుడు ప్రచారం: మంత్రి వాకిటి శ్రీహరి**

వర్షాలు ముందుగా రావడంతో జూరాల ప్రాజెక్ట్ పనులు పూర్తి కాలేదని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాల నేతలు ప్రజలను భయాందోళనకు గురి చేశారని చెప్పారు. కాళేశ్వరం కుంగిపోతే ఏమికాదని మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు జూరాలపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూసిన.. వారు నమ్మరని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌లో వర్గపోరు?

-మొదటిపేజీ తరువాయి

పోతారని, తాము ఒరిజినల్ కాంగ్రెస్ నేతలమని, తమకు ప్రాధాన్యత లేకపోతే ఎలాగని వారు ప్రశ్నిస్తున్నారు. అధికారంలో లేకపోయినా నమ్మి తాము ఇన్నేళ్లు కాంగ్రెస్‌లో ఉంటే ఇప్పుడు తమ భవిష్యత్తును నాశనం చేస్తారా అని పాత నేతలు అంటున్నారు. ఇలా రెండు వర్గాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పట్టు నిలుపుకునేలా, తమను నమ్ముకున్న వారికి పంచాయతీ ఎన్నికల్లో అవకాశాలు కల్పించాలన్న డిమాండ్ ను పార్టీ పెద్దల ఎదుటకు తెస్తున్నారు.తెలంగాణ కాంగ్రెస్‌లో ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేరిన నియోజకవర్గాల్లో ఒరిజినల్ కాంగ్రెస్ వర్సెస్ వలస కాంగ్రెస్ నేతలు అన్న రీతిలో చీలికలు వచ్చాయి. కొత్త నేతల రాకను, పాత నేతలు, కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. జగిత్యాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్సెస్ ఆపార్టీ సినియర్ నేత జీవన్ రెడ్డి మధ్య తీవ్రమైన విబేధాలు ఉన్నాయి. ఇటీవలే నియోజవర్గంలో వెలసిన ఫ్లెక్సీలలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి ఫోటోలు ప్రముఖంగా పెట్టి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఫోటో పెట్టకపోవడం పార్టీలో ఉన్న అంతర్గత విభేదాలకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఈ నియోజకవర్గంలోనే తాము ఒరిజినల్ కాంగ్రెస్ అని బ్యానర్లు జీవన్ రెడ్డి వర్గీయులు ఏర్పాటు చేయడం కూడా జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో సంజయ్ వర్గానికి ప్రాధాన్యత ఇస్తే, తాము తిరుగుబాటు చేస్తామని జీవన్ రెడ్డి వర్గీయులు ఇప్పటికే హెచ్చరికలు పంపుతున్నారు. స్టేషన్ ఘన్పూర్ లోను వర్గ విబేధాలు చోటు చేసుకున్నాయి. వరంగల్ జిల్లాలో పట్టును విడవ కూడదని అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ప్రయత్నిస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి హస్తం గూటికి చేరిన కడియం శ్రీహరి తన పట్టును కోల్పోకూడదని భావిస్తున్నారు. ఇలా రెండు వర్గాల మధ్య పోరు నడుస్తోంది. కడియం రాకను కొండా మురళి రాజకీ అవకాశవాదంగా అభివర్ణించారు. ఇక మంత్రి కొండా సురేఖ తాను మంత్రి కావడాన్ని కడియం జీర్ణించుకోలేకపోతున్నారని బహిరంగంగానే వ్యాఖ్యానించడం సంచలం సృష్టించింది. ఇలా రెండు వర్గాలు స్టేషన్ ఘన్పూర్ లో తమ రాజకీయ బలాన్ని నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ పంచాయతీ ఎన్నికల్లో తమ అనుచరులకే అవకాశాలు ఇప్పించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నాలు ప్రారంభించారు. రానున్న రోజుల్లో అంతర్గత పోరు ఎక్కడికి దారి తీస్తుందా అన్న ఆందోళనలో కాంగ్రెస్ పెద్దలు ఉన్నారు.బీఆర్ఎస్ నుంచి గెలిచిన బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హస్తం పార్టీలో చేరికతో , జెడ్పీ ఛైర్ పర్సన్ సరిత తిరుపతయ్య మధ్య వర్గ పోరు ప్రారంభమైంది. కొద్ది రోజుల క్రితం మంత్రి పొంగులేటి సమక్షంలోనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, సరితకు మద్దతు ఇస్తున్న నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఉద్దేశపూర్వకంగానే అధికార కార్యక్రమాలకు జెడ్పీ ఛైర్మన్ సరితను పిలవడం లేదని మల్లు రవి ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని వ్యతిరేకిస్తూ జెడ్పీ ఛైర్మన్ సరిత వర్గం రాజకీయాలు చేస్తోంది. ఇలా రెండు వర్గాలు ఇక్కడ తయారయ్యాయి. పంచాయతీ ఎన్నికల్లో ఎవరి వర్గం వారు వారి అనుచరులకు పంచాయతీ ఎన్నికల్లో అవకాశాల కోసం ప్రయత్నాలు ప్రారంభించారుపటాన్ చెరు నియోజవర్గం విషయానికి వస్తే ఇక్కడ మూడు వర్గాల మధ్య విబేధాలున్నాయి. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నీలం మధు,కటారి శ్రీనివాస్ గౌడ్ మధ్య మొదటి నుంచి విబేధాలున్నాయి. పార్టీ అవకాశాల కోసం ఇద్దరు ప్రయత్నిస్తున్నవారే. ఇలాంటి సందర్భంలో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ లో చేరడంతో పటాన్ చెరులో ఇప్పుడు మూడు వర్గాలయ్యాయి. అయితే నీలం మధు, కటారి శ్రీనివాస్ గౌడ్ మహిపాల్ రెడ్డి తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇక కటారి అనుచరులు అయితే ఒక అడుగు ముందుకేసి మహిపాల్ రెడ్డి కార్యాలయంపై దాడి చేశారు. అక్కడి ఫర్నీచర్, కుర్చీలను ధ్వంసం చేశారు. ఈ మూడు వర్గాలు నియోజకవర్గంలో తమ పట్టుకోసం ప్రయత్నిస్తున్నాయి. తమ అనుచరులకే స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇప్పించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ మూడు వర్గాలను సయోధ్య కుదర్చడం అంత సుళువేమి కాదని తెలుస్తోంది. ఒక వేళ ఇదే పరిస్థితి ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఇబ్బందులు ఎదుర్కోవడం ఖాయం.భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి గెలిచిన తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆయన వర్గం తెల్లం వెంకట్రావుకు వ్యతిరేక వర్గంగా ఏర్పడింది. ఇరు నేతలు నియోజకవర్గ పట్టు కోసం ప్రయత్నిస్తున్నారు. ఇరు వర్గాల మధ్య పెద్ద ఎత్తున ఘర్షణలు చోటు చేసుకోనప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ వర్గం వారికి న్యాయం చేయాలని పార్టీ పెద్దలను డిమాండ్ చేస్తున్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో బీఆర్ ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ కాంగ్రెస్ లో అంతకు ముందు బీజేపీ నుంచి చేరిన ఎనుగు రవీందర్ రెడ్డి మధ్య వర్గపోరు నడుస్తోంది. పోచారం ఎమ్మెల్యేగా ఉండగా, ఎనుగు రవీందర్ రెడ్డి నియోజకవర్గ ఇన్ చార్జిగా ఉన్నారు. పోచారం చేరిక సమయంలోనే ఎనుగు రవీందర్ రెడ్డి తీవ్రంగా ఆక్షేపించారు. ఆ తర్వాత కూడా ఆయన పోచారం పై పలు అవినీతి ఆరోపణలు బహిరంగంగానే చేయడం జరిగింది. ఇలా రెండు వర్గాలు ఈ స్థానిస సంస్థల ఎన్నికల్లో తమ అనుచరులకే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. చెవెళ్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కాలే యాదయ్య కాంగ్రెస్ లో చేరడంతో అక్కడ పాత నేతలతో వర్గ పోరు మొదలైంది. అక్కడ బలమైన కాంగ్రెస్ నేతగా ఉన్న భీం భరత్ వర్గం కాలే యాదయ్య తీరును వ్యతిరేకిస్తోంది. కాలే యాదయ్య ను పార్టీలోకి తీసుకోవడం వల్ల పాత నేతలకు అన్యాయం జరుగుతోందని వారు ఆరోపిస్తున్నారు. పాత నేతలను పక్కన పెట్టి తమ అనుచరలకే కాలే యాదయ్య ప్రాధాన్యత ఇస్తున్నారని భీం భరత్ వర్గం ఆరోపిస్తుంది. వలస వచ్చిన నేతలకు కాకుండా, పార్టీని నమ్ముకున్న విధేయులకు స్థానిక సంస్థల్లో టికెట్ ఇవ్వాలని భరత్ వర్గం డిమాండ్ చేస్తుంటే, పార్టీని నమ్ముకుని వచ్చిన తమకు అన్యాయం చేయడం సరైంది కాదని ఎమ్మెల్యే వర్గం వాదిస్తోంది.ఇలా తెలంగాణ కాంగ్రెస్ లో బీఆర్ఎస్ నుంచి చేరిన ఎమ్మెల్యే నియోజకవర్గాల్లో అంతర్గత పోరు నడుస్తోంది. ఇలా వర్గాల మధ్య సయోధ్య కుదర్చడం, రెండు వర్గాలకు న్యాయం జరిగేలా స్థానిక సంస్థల్లో వారు సూచించిన వారికి అవకాశాలు ఇవ్వడం కత్తిమీద సామే. ఎవరికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినా మరో వర్గం నుంచి సహాయ నిరాకరణ తప్పదు. ఇది స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను దెబ్బతీసే అవకాశం ఉంది. ఎన్నికల నాటికి ఈ పరిస్థితులను ఎలా మార్చుతారన్నది అటు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కు, సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ లాంటిదేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఆటంకాలు అధిగమించి అభివృద్ధి చేస్తాం



-మొదటిపేజీ తరువాయి

గ్యారేజీగా కనిపించేది. పీజేఆర్ కృషితోనే హైటెక్ సిటీ గచ్చిబౌలికి మంజూరైంది. హైటెక్ సిటీకి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆయన పునాది రాయి వేస్తే.. చంద్రబాబు దాన్ని మరోస్థాయికి తీసుకెళ్లారు. ప్రపంచంలోని నగరాలతో హైదరాబాద్ పోటీ పడాలి. న్యూయార్క్, టోక్యో వంటి నగరాలతో హైదరాబాద్ పోటీపడుతోంది. ఎంత మంది రాక్షసులు అడ్డుపడినా మా యజ్ఞం ఆగదు. రైజింగ్ తెలంగాణ-2047 లక్ష్యంతో మాతో అందరూ కలిసి వస్తున్నారు.


**3 లేయర్లుగా తెలంగాణ..**

3 లేయర్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని విభజించాలనుకున్నాం. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి. కాలుష్యం కారణంగా నేడు ఢిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే పాలకులు సరైన ప్రణాళిక లేకపోవడమే కారణం. వర్షం వస్తే చెన్నై అతాలాకుతలమవుతోంది, బెంగళూరు నగరం ట్రాఫిక్‌లో చిక్కుకుంటోంది. ఢిల్లీ, చెన్నై, బెంగళూరు నుంచి మనం నేర్చుకోవాలి. హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాం. డీజిల్ బస్సులను నగరానికి అవతలకు పంపించే చర్యలు చేపట్టాం. నగరంలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం. ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొంటున్న వారికి పన్ను లేకుండా చేస్తున్నాం. నాలాలు కబ్జాలకు గురవడం వల్లే నగరంలో ముంపు తీవ్రత పెరిగింది. చెరువుల్లో అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చి వేసింది. వరద నీళ్లు వెళ్లేందుకు చెరువుల్లేకుండా కొందరు కబ్జాలు చేశారు. బతుకమ్మకుంటను భారాస నాయకులు ఆక్రమించుకుంటే.. కబ్జా నుంచి విడిపించాం. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ అభివృద్ధి చేస్తే 5లక్షల ఉద్యోగాలు వచ్చాయి. హైదరాబాద్‌పై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టాం. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా మారబోతోంది. అందరికీ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం వస్తుంది" అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## 'మిస్టర్ రేవంత్.. మీ తెలివి తక్కువ నిర్ణయాలను మేం రద్దు చేస్తాం'

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి ధ్వజమెత్తారు. ప్రధానంగా అన్నపూర్ణ క్యాంటీన్‌ల పేర్లు మార్చడంపై ప్రభుత్వంపై మండిపడ్డారు కేటీఆర్. ఢిల్లీ బాస్‌లకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు విధేయతను చూపించాలనుకుంటే.. మీ పేర్లను రాజీవ్ లేదా జవహర్‌గా మార్చుకోండి అంటూ చురకలంటించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా అకౌంట్ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ' అన్నపూర్ణ క్యాంటీన్‌ల పేరు మార్చడం హాస్యాస్పదం.. సిగ్గుచేటు. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత మీ తెలివి తక్కువ నిర్ణయాలను రద్ద చేస్తాం. 2028లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మీ నిర్ణయాలకు చరమగీతం పాడతాం' అని కేటీఆర్ హెచ్చరించారు.

## హలో నిరుద్యోగి.. ఛలో సెక్రటేరియట్!



**హైదరాబాద్:** 'హలో నిరుద్యోగి.. ఛలో సెక్రటేరియల్ పోస్టర్‌ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు రిలీజ్ చేశారు. శనివారం, జూన్ 28) తెలంగాణ భవన్‌లో నిరుద్యోగులతో కలిసి హలో నిరుద్యోగి.. ఛలో సెక్రటేరియల్ పోస్టర్‌ను హరీష్ రావు విడుదల చేశారు. దీనిలో భాగంగా హరీష్ రావు మాల్లాడుతూ.. ' ఉస్మానియా యూనివర్శిటీ, అశోక్ నగర్ నుంచి పెద్ద ఎత్తును నిరుద్యోగులు తెలంగాణ భవన్‌కు వచ్చారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని జూలై 4వ తేదీన ఛలో సచివాలయానికి పిలుపునిచ్చారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం కార్యక్రమంకు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుంది.నిరుద్యోగుల ఛలో సచివాలయంకు పార్టీ మద్దతు ఇచ్చినట్లు నిరుద్యోగులు చెప్పారు. బీఆర్ఎస్ హయంలో 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దక్కేలా కేసీఆర్ చొరవ తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న జాబ్ క్యాలెండర్ లో ఒక్క నోటిఫికేషన్ విడుదల చేయడం లేదని నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదు జాబ్ లెస్ క్యాలెండర్ ఇది దగా క్యాలెండర్. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న జాబ్ క్యాలెండర్ అమలు కావడం లేదని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల సమయంలో ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు హామీ ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 12 వేల ఉద్యోగాలకు మించి ఇవ్వలేదు. ఎన్నికల సమయంలో ఇందిరమ్మ నమరాలుగా మాట ఇస్తున్న అని ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ ఇచ్చారు.యూత్ డిక్లరేషన్ లో 5 అంశాల చెప్పిన ప్రియాంక గాంధీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు. స్కూటీ అంటే నాకు ఇష్టమని చెప్పిన ప్రియాంక గాంధీ, మహిళ స్టూడెంట్స్ కి ఇస్తామన్న స్కూటీ ఏమైందో సమాధానం చెప్పాలి. నిరుద్యోగ భృతి ఇస్తామన్న చెప్పిన ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న నిరుద్యోగ భృతి అతి గతి లేదు. యూత్ డిక్లరేషన్ లో 5 హామీలు ఇచ్చిన ప్రియాంక గాంధీ, అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు. యూత్ డిక్లరేషన్ నెరవేర్చనందుకు రేవంత్ రెడ్డి పైన ఎందుకు మొట్టి కాయలు వెయ్యడం లేదు. ఎన్నికల సమయంలో తెలంగాణకు వచ్చిన గాంధీ కుటుంబం నిరుద్యోగ యువతి యువకులకు హామీలు ఇచ్చి దారుణంగా మోసం చేశారు. నిరుద్యోగుల పక్షాన మాట్లాడిన ప్రొఫెసర్ కోదండరాం, ఆకూనురి మురళీ, రియాజ్, ఆఖరికి ప్రియాంక గాంధీకి ఉద్యోగం వచ్చింది. తెలంగాణ రక్తంలోనే ప్రశ్నించే తత్వం ఉంటుంది. నిరుద్యుగులరా మీరు పోరాడుతూనే ఉండండి. మీ న్యాయ బద్ధమైన పోరాటానికి సంపూర్ణ మద్దతు బిఆర్ఎస్ ఇస్తుంది. రేపటి తరమైన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి' అని డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

## ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయలేదెందుకు?

దేశాభివృద్ధికి ఒక ముఖ్యమైన కొలమానం యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించడం. తద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం. గత దశాబ్దకాలంగా అన్ని రంగాల్లో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు గణనీయంగా తగ్గిపోయాయి. నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ (ఎన్ఎస్ఎస్ఓ) గత నాలుగున్నర దశాబ్దాల్లో ఇంతటి భారీ స్థాయిలో నిరుద్యోగం ఎన్నడూ లేదని స్పష్టంగా తన నివేదికలో తెలిపింది. ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఎల్ఐసి, ఇండియన్ రైల్వేస్ వంటి సంస్థల్లో లక్షలాది ఖాళీలు భర్తీ కాకుండా ఉండిపోయాయి. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో సుమారు పది లక్షల ఖాళీలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వమే స్వయంగా పార్లమెంటుకు తెలిపింది. దేశ సరిహద్దుల్లో కాపలా కాస్తూ, దేశం లోపల విపత్తులు సంభవించిన సమయాల్లో ఆదుకునే దేశ రక్షణ (ఆర్మీ) వ్యవస్థలో సైతం లక్షన్నరకు పైగా ఖాళీలు ఉన్నాయని మీడియాలో వార్తలు వచ్చాయి. అగ్నిపథ్ పథకం ఒక విఫల ప్రయోగం. హడావిడిగా దీన్ని ఏర్పాటు చేయడం, దీనిపై వస్తున్న విమర్శల్ని పట్టించుకోక పోవడం, కనీసం సమీక్ష కూడా చేయకపోవడం కేంద్ర ప్రభుత్వానికే చెల్లింది! అగ్నివీర్ల సర్వీస్‌ను కేవ లం నాలుగేండ్ల వ్యవధికి పరిమితం చేయడం సరైంది కాదు. అతి తక్కువ కాలం మాత్రమే సేవలం దించి ఆ తర్వాత వాళ్లు ఏ రకంగా స్థిరపడగలరు? దేశ వ్యాప్తంగా వివిధ యూనివర్సి టీలు, కళాశాలలు, పాఠశాలలతో సహా మొత్తం విద్యారంగంలో అధ్యా పక, ఉపాధ్యాయ పోస్టులు లక్షల సంఖ్యలో ఖాళీగా ఉన్నాయి. దేశంలోని అనేక రంగాల్లో లక్షలాది మంది ఉద్యోగులు, కార్మికులు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతుల్లో పని చేస్తున్నారు. వీరిలో అనేక మందికి నియామక పత్రాలు కూడా లేవు. లక్షలాది మంది తాత్కాలిక ఉద్యోగులకు పెన్షన్, పి.ఫ్, ఆరోగ్య బీమా వంటి కనీస సౌకర్యాలు కొరవడి పలు ఇబ్బందులు పడుతున్నారు. అనేక విద్యా సంస్థల్లో కాంట్రాక్టు పద్ధతుల్లో ప్రొఫెసర్లు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పని చేస్తున్నారు. శాశ్వత ఉద్యోగాలు కాకుండా తుమ్మితే ఊడిపోయే విధంగా ఉద్యోగాలు ఉంటే ఆయా సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికుల నుండి అంకిత భావం, చిత్తశుద్ధి ఎలా ఆశించగలం? యూపీఏ-1 ప్రభుత్వ హయాం నుండి అమలవుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దేశానికి ఎంతో మేలు చేసింది. కొన్ని రాష్ట్రాల్లో ఈ పథకం అమల్లో లోపాలు ఎదురైనప్పటికీ, దీన్ని మరింత పటిష్టం చేసి ఏడాదికి కనీసం రూ 2 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపులు చేయగలిగితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. దేశాభివృద్ధి ప్రక్రియలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కీలకం. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ ప్రాధాన్యతను ఏ మాత్రం గుర్తించడం లేదు. అవసరమైన నిధులూ ఇవ్వడం లేదు. పైగా గ్రామీణ ఉపాధి హామీని అన్ని పట్టణాలకు విస్తరింప చేయాలని జాతీయ ఉద్యోగ, కార్మిక సంఘాలు ఎప్ప టినుంచో కోరుతున్నా, దానిపై నోరుమెదపడం లేదు. కేంద్ర ప్రభుత్వ స్టాటిస్టిక్స్ మంత్రిత్వశాఖ ఇటీవల విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే డేటా ప్రకారం మే, 2025లో 15-29 సంవత్సరాల వయస్సు ఉన్న గ్రామీణ యువతలో నిరుద్యోగం రేటు 13.7 శాతానికి, అదే అర్బన్ యువతలో 17.9 శాతానికి పెరిగింది. మహిళల్లో అయితే నిరుద్యోగం 5.8 శాతానికి పెరిగింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ఇచ్చిన నివేదిక గత దశాబ్ద కాలంలో మొత్తం దేశం యువతలో నిరుద్యోగ రేటు 22 శాతానికి చేరుకుందని పేర్కొంది. మరో పక్క సాఫ్ట్ వేర్ రంగంలోని పరిస్థితులు కూడా ఏమంత సజావుగా లేవు. ఉద్యోగాల భద్రత కొరవడింది. పలు ఐ.టి కంపెనీలు తమ ఉద్యోగుల సంఖ్యను తగ్గించేశాయి. సాంకేతిక పరిజ్ఞానం కేంద్రీకృతమవు తోంది. పలు కంపెనీల్లో వేతన స్తంభన నెలకొన్నది. దేశ సంపద పెరిగింది. కానీ అభివృద్ధి ఫలాలు దేశ ప్రజలందరికీ దక్కడం లేదు. ఇది మన వ్యవస్థ ప్రధాన వైఫల్యం. ప్రపంచంలో మన దేశ జీడీపీ ఏ స్థానానికి చేరుకున్నదనే దానికన్నా, ప్రజల ఆదాయాలు, పౌష్టికాహారం, విద్య,ఆరోగ్య సంరక్షణ, ఉపాధి కల్పన వంటి ముఖ్యమైన అంశాలను మాత్రమే దేశ ప్రగతి విషయంలో ప్రమాణికాలుగా తీసుకోవాలి.ఈ నేపథ్యంలో వివిధ రంగాలకు చెందిన లక్షలాది మంది ఉద్యోగులు, కార్మికులకు దేశంలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించాలి. ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఉపాధి కొరత సమస్యను అధిగమించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. ఈ సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘాలు జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చాయి. ప్రజలు, ప్రజాతంత్రవాదులు, విద్యార్థులు, మేధా వులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలి.

## పౌరాణిక చిత్రాల బ్రహ్మ

# కమలాకర కామేశ్వరరావు

తెలుగు సినిమా ప్రపంచంలో ప్రత్యేక స్థానం కమలాకర కామేశ్వరరావు ది. పౌరాణిక సినిమాలకు కేరాఫ్ అడ్రస్ ఆయనదే. తెలుగు సినిమా ప్రేక్షకుల హృదయాలలో దైవ స్వరూపునిగా సుస్థిర స్థానం సంపాదించుకుని, పాత తరానికి చెందిన కొందరిచే చిత్ర పట పూజలు సైతం అందుకున్న ఎన్టీఆర్, పౌరాణిక హీరోగా వెలుగు వెలగడానికి కారణం కమలాకర కామేశ్వరరావు తీసిన సినిమాలే. తెలుగు పౌరాణిక చిత్రాలకు సాటి రాగల పౌరాణికాలు యావద్భారత దేశంలోనే మరే భాషలో లేవు. తెలుగు పౌరాణికాలకు ఆ ఘనతను సాధించి పెట్టిన చిత్రాలు చాలానే ఉన్నాయి. నర్తనశాల, పాండవ వనవాసం లాంటివి ఆయన దర్శకత్వ ప్రతిభకు నిదర్శనంగా మిగిలి పోయాయి. వాస్తవానికి తెలుగు ప్రేక్షకులకు తన సినిమాలతో భక్తి మార్గం పట్టించిన ఘనుడాయన. ఆయన తీసిన సినిమాలు.. ఒక్కొక్కటి ఒక్కొక్క ఆణిముత్యం. కమలాకర కామేశ్వరావు 1911 అక్టోబర్ 4న మచిలీపట్నంలో జన్మించారు. అక్కడే బి.ఎ పూర్తి చేశారు. మొదట్లో కృష్ణా పత్రికలో 'సినీఫాన్' అన్న పేరుతో సినిమా రివ్యూలు వ్రాసే వారు. విడుదలైన తెలుగు సినిమాలనుబీ న్యూ థియేటర్స్, ప్రభాత్ వారి హిందీ సినిమాలనూ కూలంకషంగా పరిశీలిస్తూ నిశితంగా విమర్శించేవారు. సినిమాల్లో కథ, కథాసంవిధానం ఎలా వున్నాయి? ఆ సినిమాలు టెక్నికల్ గా ఎలా వున్నాయి? అన్న విషయాల మీద ఆయన విమర్శలు సాగేవి. తెలుగు, హిందీ సినిమాలే గాక ఆంగ్ల చిత్రాల గురించి కూడా వ్రాసేవారు.1931లో నోబెల్ బహుమతి గ్రహీత పెరల్ బక్ రాసిన 'గుడ్ ఎర్త్' నవలను 1937లో సిడ్నీ ఫ్రాంక్లిన్ దర్శకత్వంలో ఇర్వింగ్ తాల్ బర్గ్ సినిమాగా నిర్మించగా, అందులో పాల్‌ముని, లూసీ రైనర్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఆస్కార్‌ను గెలుచుకుంది. ఈ సినిమా గురించి కమలాకర నాలుగు వారాలు సమీక్షలు రాశారు. నిశిత దృష్టితో రాసిన ఆ సమీక్షలు పాఠకులను విపరీతంగా ఆకర్షించాయి. ఆయన సినిమా విమర్శలకు ఎంతో విలువ ఉండేది. ఆ విమర్శలు విజ్ఞులందరికీ ప్రామాణికంగా ఉండేవి. ఆ విమర్శల్ని చదివి, వాటిలో 'బాగుంది' అని వ్రాస్తేనే ఆ సినిమాలను చూసేవాళ్ళు, బాగలేదని వ్రాస్తే చూడని వాళ్ళు కూడా ఉండేవారు. ఆయాన విమర్శలను నార్ల వెంకటేశ్వరరావు, గూడవల్లి రామబ్రహ్మం లాంటి ప్రముఖులందరూ ప్రశంసించారు. 'వస్త్రాపహరణం', 'మానసంరక్షణం' చిత్రాల మీద వ్రాసిన విమర్శలే కామేశ్వర రావును సినిమా రంగంలోకి అడుగులు వేసేలా చేశాయి. 1936లో ఆయన సినిమాల మీదున్న మక్కువతో మద్రాస్ చేరారు. స్క్రిప్ట్ మీదున్న పట్టువల్ల. మొదట్లో రచయితగా పని చేశారు. అదే సమయంలోనే కె.వి. రెడ్డి దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేశారు. ఆయనతో కలిసి అనేక సినిమాలకు స్క్రిప్ట్ వర్క్ కూడా చేశారు. వాహినీ వారి దేవత చిత్రం నుంచి కామేశ్వరరావు అసోసియేట్ గా పనిచేశారు. ఆసియాలోకెల్లా అతిపెద్ద స్టూడియోగా పేరుపొందిన వాహినీ స్టూడియోకు శంకుస్థాపన జరిగినప్పుడు మట్టి వేసిన వారిలో కామేశ్వరరావు ఒకరు. బందరులో కామేశ్వరరావుకు పింగళి నాగేంద్రరావుతో ఉన్న పరిచయంతో, కామేశ్వరరావు



ఆయనను కె.వి.రెడ్డికి, బి.ఎన్.రెడ్డికి పరిచయం చేశారు. అలా తెలుగు సినిమా చరిత్రలో అత్యంత ప్రతిభా వంతమైన రచయితను పరిశ్రమకు పరిచయం చేసింది కూడా కామేశ్వరరావే. కమలాకర కామేశ్వరావు దర్శకత్వం వహించిన మొదటి సినిమా 'చంద్రహారం'. ఇది జానపద సినిమాగా తెరకెక్కింది. ఇదే సినిమాను తమిళ వెర్షన్‌లో కూడా చేశారు.ఆ తర్వాత తీసిన 'పెంకి పెళ్లాం' సినిమా చేశారు. ఎన్టీఆర్‌తో కలిసి 'పాండురంగ మహాత్మ్యం' అనే పౌరాణిక సినిమా చేసిన కామేశ్వరరావుకు ఊహించని పేరు వచ్చింది. ఈ సినిమా అప్పటి వరకు గ్లామర్ హీరోగా వెలిగిన ఎన్టీఆర్ ఈ సినిమాలో మరో కోణంలో చూపించి సక్సెస్ అందుకున్నారు. తర్వాత వరుసగా 'శోభ', 'రేచుక్క పగటి చుక్క', 'మహాకవి కాళిదాసు' 'మహామంత్రి తిమ్మరుసు' లాంటి సినిమాలు ఆయన దర్శకత్వంలో వచ్చి హిట్స్ అందుకున్నాయి. 'మహాకవి కాళిదాసు', 'మహామంత్రి తిమ్మరుసు' సినిమాలకు రాష్ట్రపతి పురస్కారం అందుకున్నారు కామేశ్వరరావు.

1962లో వచ్చిన 'గుండమ్మకథ', 'మహమంత్రి తిమ్మరుసు' వంటి వరుస సక్సెస్‌లతో బాక్సాఫిస్ దగ్గర కామేశ్వరావు పేరు మారుమ్రోగి పోయింది. 'గుండమ్మ కథ' సినిమా కుటుంబ కథా చిత్రంగా కామేశ్వరరావుకు మంచి పేరు తెచ్చుకుంది. కామేశ్వరరావు దర్శకత్వంలో వచ్చిన మరో హిట్ మూవీ 'నర్తనశాల'. ఈ సినిమాతోనే ఎస్.వి.రంగారావుకు ప్రపంచ వ్యాప్తంగా పేరొచ్చింది. జకార్తాలో జరిగిన ఆఫ్రో ఏషియన్ ఫిలిం ఫెస్టివల్‌లో పాల్గొని ఉత్తమ నటుడిగా ఎస్వీఆర్ అవార్డు అందుకున్నారు. అంతకు ముందు కమలాకర దర్శకత్వంలో వచ్చిన 'పాండవ వనవాసం' సినిమా కూడా కామేశ్వరరావుకు మంచి పేరు తీసుకొచ్చింది. పౌరాణిక సినిమాల్లో అదే ఆయన ఫస్ట్ మూవీ. ఆ తర్వాత 'శకుంతల', 'శ్రీకృష్ణ తులాభారం', 'కాంభోజరాజు కథ', 'శ్రీకృష్ణావతారం', 'కలిసిన మనసులు', 'వీరాంజనేయ' లాంటి సూపర్ హిట్ సినిమాలు దర్శకుడిగా ఆయన ఖ్యాతిని పెంచాయి. పౌరాణికాల మీదున్న పట్టుతో 1972లో కామేశ్వరరావు పిల్లలతో 'బాల భారతం' సినిమా తీసి ప్రేక్షకులను మెప్పించారు. 1970 ద్వితీయార్థానికి తెలుగులో పౌరాణికాలకు ఆదరణ పెరిగింది. ఒక రకంగా ఎన్టీఆర్ పౌరాణిక హీరోగా ఒక వెలుగు వెలగడంలో కమలకర కామేశ్వరరావు తీసిన సినిమాలే కీ రోల్ పోషించాయి. రామారావు కూడా కమలకర కామేశ్వరరావును తన గురువుగా భావించేవారు. 'కురుక్షేత్రం', అంతగా విజయవంతం కాకున్నా, తర్వాత ఆయన దర్శకత్వంలో వచ్చిన 'సీతారామ వనవాసం', 'వినాయక విజయం', 'వాసవీ కన్యకా పరమేశ్వరి మహాత్మ్యం', 'సంతోషిమాత వ్రత మహాత్మ్యం', 'శ్రీదత్త దర్శనం', 'అష్టలక్ష్మి వైభవం', 'ఏడుకొండల స్వామి' లాంటి పౌరాణిక సినిమాలెన్నో బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్‌గా నిలిచాయి. దర్శకుడిగా కమలాకర కామేశ్వరరావు పౌరాణిక, చారిత్రాత్మక, జానపద, సాంఘిక సినిమాలు చేసినా.. ఆయనకు పేరు సంపాదించి పెట్టినవి మాత్రం పౌరాణికాలే. అందుకే ఆయన్ని అందరు తెలుగు వెండితెర పౌరాణిక బ్రహ్మగా కీర్తిస్తారు. ఎన్నో అపురూపమైన చిత్రాలలో ప్రేక్షకుల మనసు దోచుకున్న కామేశ్వర రావు 1998 జూన్ 29న కన్ను మూశారు. గ్లాస్గో పంచె, తెల్లని మల్లెపూల వంటి జుబ్బా, నెరసిన జుట్టు, నుదుట కుంకుమ బొట్టు... జీవితంలో ప్యాంటు వేయని మూర్తీభవించిన తెలుగుదనానికి ప్రతీకగా నిలిచిన కమలాకర కామేశ్వరరావు మన మధ్య లేకపోయినా. ఆయన సినిమాలతో ఇప్పటికీ ప్రేక్షకుల మదిలో చిరంజీవిగా నిలిచే ఉన్నారు.

# భారతీయ గణాంకాల పితామహుడు

ప్రశాంత్ చంద్ర మహలనోబిస్ (1893 జూన్ 29 - 1972 జూన్ 28) భారతీయ శాస్త్రవేత్త, అనువర్తిత గణాంకశాస్త్రవేత్త. భారత ప్రణాళిక వ్యవస్థకు పితామహుడు జవహర్ లాల్ నెహ్రూ అయితే, భారత ప్రణాళిక పథానికి పి.సి.మహలనోబిస్ నిర్దేశకుడిగా ప్రసిద్ధిచెందాడు. అతను గణాంక కొలత అయిన "మహలనోబిస్ డిస్టెన్స్" ద్వారా గుర్తింపబడ్డాడు. ఆయన భారతదేశ మొదటి ప్లానింగ్ కమీషన్ సభ్యుడు. ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్ ను స్థాపించాడు. 1893లో కోల్‌కతలో జన్మించిన మహలనోబిస్ భౌతిక శాస్త్రంలో శిక్షణ పొంది, అధ్యాపకుడిగా, ప్రిన్సిపాల్ గా రిటైరైనాడు. అతనికి గణాంక శాస్త్రంలో కల ఆసక్తి కారణంగా ఆ రంగంలో నైపుణ్యం సాధించి చివరికి ఆ రంగంలోనే జగత్ప్రసిద్ధి చెందినాడు. గణాంక శాస్త్ర రంగంలో అతని సేవలకు గుర్తింపుగా లండన్ లోని రాయల్ సొసైటీ పెల్లోగా ఎన్నికయ్యాడు. 1946లో ఐక్యరాజ్య సమితి గణాంక శాస్త్ర కమిషన్ సభ్యుడిగా, 1949లో కేంద్ర మంత్రివర్గపు గణాంక శాస్త్ర గౌరవ సలహా దారుడిగా నియమించ బడ్డాడు. 1950లో నేషనల్ శాంపిల్ సర్వే స్థాపనలో మహలనోబిస్ కీలకపాత్ర వహించాడు. 1949 జాతీయాదాయ కమిటీ చైర్మెన్ గా మహలనోబిస్ జాతీయాదాయ గణాంకాలకు ప్రాతిపదిక స్వరూపాన్ని ఇచ్చాడు. 1955 నుండి 1967 వరకు ప్రణాళిక సంఘం సభ్యుడిగా తన సేవలందించాడు. రెండో పంచవర్ష ప్రణాళిక రూపకల్పనలో అతని కృషి అనిర్వచనీయం. భారీ పరిశ్రమలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన ఆ ప్రణాళిక నమూనా మహలనోబిస్ నమూనా గా ప్రసిద్ధిగాంచింది. 1893 జూన్ 29 న కోల్‌కతలో జన్మించిన మహలనోబిస్ పూర్తి పేరు ప్రశాంత్ చంద్ర మహలనోబిస్. ఆయన పూర్వీకుల స్వస్థలం నేటి బంగ్లాదేశ్ ప్రాంతం. జీవనోపాధి కోసం మహలనోబిస్ తాత కోల్‌కత ప్రాంతానికి చేరి స్థిరపడ్డాడు. మహలనోబిస్ బాల్యం, విద్యాభ్యాసం కూడా కోల్‌కత లోనే కొనసాగింది. ప్రెసిడెన్సీ కళాశాలలో ఆయనకు జగదీష్ చంద్రబోస్, ప్రఫుల్ల చంద్ర రే బోధించారు. 1912లో భౌతిక శాస్త్రం (ఆనర్స్) లో పట్టభద్రుడయ్యాడు. మహాలనోబిస్ 1913 లో లండన్ బయలుదేరి కేంబ్రిడ్జ్ లోని కింగ్స్ కాలేజీలో చేరాడు. గణిత శాస్త్రం, భౌతిక శాస్త్రం అభ్యసించాడు. గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్‌ను విశ్వ విద్యాలయంలో కలిశాడు. అభ్యసనం పూర్తి కాగానే మహలనోబిస్ కోల్ కత లోని ప్రెసిడెన్సీ కళాశాలలో భౌతిక



శాస్త్ర అద్యాపకుడిగా ప్రవేశించాడు. 30 సంవత్సరాల పాటు సేవలందించి చివరగా ప్రిన్సిపాల్ గా రిటైరయ్యాడు. పి.సి.ఎం గా స్నేహితులచే పిలువబడిన ఆయన... ప్రమథ నాథ్ బెనర్జీ (మింటో ప్రొఫెసర్ ఆఫ్ ఎకనామిక్స్), నిఖిల్ రంజన్ సేన్ (ఖైరా ప్రొఫెసర్ ఆఫ్ అప్లైడ్ మ్యాథమెటిక్స్) మరియు సర్ ఆర్ఎన్ ముఖర్జీలతో కలిసి, మహాలనోబిస్ 1932 లో ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ ను స్థాపించారు. ఆ సంస్థ 1959 లో జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థగా ప్రకటించ బడింది. 1933లో భారత గణాంక శాస్త్ర పత్రిక సాంఖ్య ప్రచురణను ఆయన ప్రారంభించాడు. 1940 లలో శాంపిల్ సర్వే మీద అతను సాగించిన పరిశోధనల ఫలితంగా 1950లో నేషనల్ శాంపిల్ సర్వే స్థాపితమైంది.

ప్రెసిడెన్సీ కళాశాల అద్యాపకుడిగా ఉన్నపుడే గణాంక శాస్త్రజుడిగా ప్రసిద్ధిచెందాడు. అతను గణాంక శాస్త్రంలో చేసిన సేవలకు గుర్తింపుగా 1945లో లండన్ లోని రాయల్ సొసైటీ ఫెలోగా ఎన్నికయ్యాడు. 1946లో ఐక్యరాజ్య సమితి గణాంక కమిషన్ సభ్యుడిగా నియమించ బడ్డాడు.1949లో కేంద్ర మంత్రివర్గపు గణాంక శాస్త్ర గౌరవ సలహాదారుడిగా నియమించ బడ్డాడు. దీనితో దేశానికి ఆర్థిక, గణాంక సేవలందించడానికి అవకాశం లభించింది. 1950 ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అధ్యక్ష ఉపన్యాసంలో జాతీయ ప్రణాళిక విధానంలో గణాంక శాస్త్రం అంతర్భాగం అని పేర్కొన్నాడు. భారతీయ గణాంక సంస్థ (ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్) స్థాపనలో ప్రముఖ పాత్ర వహించాడు. స్థూల జాతీయోత్పత్తి, సంబంధిత ఇతర అంశాలను అంచనా వేయడం ఈ సంస్థ బాధ్యత. జాతీయాదాయ కమిటీ చైర్మెన్ గా మహలనోబిస్ జాతీయాదాయ లెక్కలకు ప్రాతిపదిక స్వరూపాన్ని రూపొందించాడు. సోవియట్ యూనియన్ ప్రణాళిక విధానానికి ప్రభావితుడైన జవహర్ లాల్ నెహ్రూ దేశంలో కూడా ఒక ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టు దశలో పి.సి.మహలనోబిస్ ప్రణాళిక విధాన రంగంలో ప్రవేశించాడు. 1950లో ప్రణాళిక సంఘం స్థాపితమైనప్పటి నుంచి గణాంక శాస్త్ర సలహాదారుడిగా సేవలందించాడు. 1955 నుండి 1967 ప్రణాళిక సంఘం సభ్యుడిగా నియమించ బడ్డాడు. ముఖ్యంగా భారీ పరిశ్రమలకు ప్రాముఖ్యం ఇచ్చిన రెండో పంచవర్ష ప్రణాళిక రూపకల్పనలో పి.సి.మహలనోబిస్ పాత్ర అనిర్వచనీయం. ఇది మహలనోబిస్ నమూనాగా ప్రసిద్ధి చెందినది. వర్తమాన ఆర్థిక వ్యవస్థకు ఉపయోగ కరమైన ప్రమాణాలను మహలనోబిస్ రెండో పంచవర్ష ప్రణాళికలో ప్రవేశ పెట్టాడు. ప్రణాళిక ఆలోచనలకు నిర్దిష్ట రూపం కల్పించడంలో మహలనోబిస్ ఎంతో సహకరించాడు. రవీంద్రనాథ్ ఠాగూర్‌కు కార్యదర్శిగా పనిచేశాడు. విశ్వ భారతి విశ్వ విద్యాలయంతో కూడా సంబంధం కలిగి ఉన్నాడు. 1944లో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి వెల్డన్ మెడల్ పురస్కారం సొంతం చేసుకున్నాడు.1945లో లండన్ లోని ఫెలో ఆఫ్ ది రాయల్ సొసైటీ సభ్యత్వం పొందాడు.1957లో అంతర్జాతీయ గణాంక సంస్థ గౌరవ అధ్యక్షుడిగా హోదా పొందాడు.1968లో భారత ప్రభుత్వము పద్మ విభూషణ్ పురస్కారం చే గౌరవించింది. భారత ఆర్థిక వ్యవస్థకు దిశానిర్దేశం చేసిన మహలనోబిస్ తన డెబ్భై తొమ్మిదవ పుట్టినరోజుకు ఒక రోజు ముందు, జూన్ 28, 1972 న మరణించాడు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, మహాలనోబిస్ గౌరవార్థం జూన్ 29 ను జాతీయ గణాంక దినోత్సవంగా ప్రకటించారు.

# భూభారతి చట్టంను రైతులకు అనుకూలంగా ఎలాంటి లొసుగులు లేకుండా అమలు చేయాలి

## పెంచిన బస్సు చార్జీలు,ఇతర అన్ని రకాల నిత్యవసర అధిక ధరలను నియంత్రించాలి..

## బెల్లంపల్లి తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన ఎంసిపిఐయు పార్టీ నాయకులు



**బెల్లంపల్లి,జూన్28 (సూర్యరేఖ )** ఎంసిపిఐయు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బెల్లంపల్లిలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కి ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసలేటి వెంకటేష్,లు మాట్లాడుతూ. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను ప్రజలు నమ్మి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించినారని తెలిపారు.ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామిక హక్కులపై గత పాలకులులే నిర్బంధాలు తీవ్రమయ్యాయని,గత పాలకులను ఓడించి మిమ్ములను గద్దెనెక్కించితే పరిపాలనను ప్రజా అనుకూలంగా చేయడంలో వైఫల్యం చెందినారని ఆరోపించారు.రాష్ట్రంలో విద్య,వైద్యం దోపిడీ విచ్చలవిడిగా పెరిగిందని,సీజన్ వ్యాధులు వ్యాపిస్తున్న గ్రామంలో హెల్త్ క్యాంపులు లేవని, రాష్ట్రంలో ఇప్పటికీ వందలాది గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని,జాతీయ రహదారుల మినహా మిగిలిన రహదారులు పై ప్రయాణం చేయాలంటే ప్రజలకు చుక్కలు కనిపిస్తున్నాయని మండిపడ్డారు.రాష్ట్రంలో ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ మాఫియా తమ గుప్పెట్లోకి తీసుకొని వ్యాపారం చేస్తున్న అధికారులు నిరోధించడం లేదని, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా కార్యకలాపాలు,ఇతర అవసరాలకు ప్రభుత్వ భూములు లేకుండా చేసే పరిస్థితి ఉన్నదని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలకు ఇల్లు ఇవ్వటం లేదని ఆరోపించారు.రాజకీయ నాయకుల జోక్యం వలన అసలైన అలబ్ధిదారులు మోసపోతున్నారని,వయస్సు పైబడిన వృద్ధులకు, వితంతువులకు,వికలాంగులకు ప్రభుత్వం చేయూత పింఛన్లు ఇవ్వడం లేదని మండిపడ్డారు. బస్సు చార్జీలు,రైలు చార్జీలు,నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినాయని,ఈ పరిస్థితులలో పేద మధ్యతరగతి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంసిపిఐయు మండల కమిటీ డిమాండ్ చేశారు. తక్షణమే పరిష్కరించాలని ఎంసి పిఐయు పార్టీ మండల కమిటీ తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆటో కార్మికులకు హామీ ఇచ్చిన నెలకు రూ.12 వేలు,వ్యవసాయ కార్మిక సంక్షేమం కోసం రూ.15వేలు,కౌలు రైతులకు ఇచ్చిన హామీ, మహిళలకు నెలకు రూ.2500 హామీ తక్షణమే అమలు చేయాలని,తెలంగాణ ఉద్యమకారులకు, కళాకారులకు ఇంటి స్థలం,నెలకు రూ.25 వేలు హామీని,జర్నలిస్టులకు ఇంటి స్థలం హామీలకు తక్షణమే అమలు అమలు చేయాలన్నారు. భూభారతి చట్టంలో గ్రామంలో రైతులకు అనుకూలంగా ఎలాంటి లొసుగులు లేకుండా అమలు చేయాలని తెలిపారు.సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని,విద్య,వైద్య రంగాలను ప్రైవేట్ రంగం నుండి తొలగించి ప్రభుత్వ రంగంలోకి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి ఆరెపల్లి సతీష్,బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# బడుగు,బలహీన వర్గాల పిల్లలకు విద్యను చేరువ చేయాలి





పాఠశాల చైర్మన్ శ్యాంవేరా

**నాంపల్లి,హైద్రాబాద్,జూన్28(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ ప్రాంతంలోని విద్యాశ్రీ ప్రాథమిక పాఠశాలలో హైస్కూల్ చైర్మన్ శ్యామ్ వెరా,డైరెక్టర్ సునీత శ్యాంవేరా చేతుల మీదిగా అక్షర అభ్యాస పూజ ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలతో శాస్త్రోక్తముగా సరస్వతి దేవి చిత్రపటానికి ప్రత్యేక అక్షర అభ్యాస పూజను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యాశ్రీ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రం,దేశం విదేశాలలో ఉన్నత స్థానాలలో ఉన్నారని,అది తమకెంతో సంతృప్తిని ఇస్తుందని అన్నారు. పాఠశాల నిర్వహణ ధనార్జనే ధ్యేయంగా ఉండకూడదని అన్నారు. సమాజంలోని పెద్ద బడుగు బలహీన వర్గాల పిల్లను కూడా విద్యకు చేరువ చేయాలన్నదే తమ అభిమతమన్నారు.

# సౌమ్య మిశ్రాని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





కాలనీలకు డ్రైనేజీ అవుట్ లెట్ సమస్యను పరిష్కరించాలని కోరిన ఎమ్మెల్యే

**ఉప్పల్,జూన్28(సూర్యరేఖ)** ఎన్నో యేండ్ల నుండి చర్లపల్లి డివిజన్ కు సంబంధించిన రెడ్డికాలనీ భగవాన్ కాలనీ,కృష్ణనగర్, ఎంఎంఆర్ తదితర కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షపు నీరు బయటికి పోలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్లపల్లి జైళ్ల డైరెక్టర్ ను సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జైళ్ల డైరెక్టర్ జనరల్గా సౌమ్య మిశ్రా అక్కడికి వెళ్లి సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వారం రోజుల క్రితం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో హెూంశాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలవగా వెంటనే సౌమ్య మిశ్రాకు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్,రెడ్డికాలనీ ప్రెసిడెంట్ భూమిరెడ్డి ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, జీవన్ రెడ్డి, సురేందర్ రెడ్డి,వెలుమరెడ్డి అమరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పి.వీ నరసింహారావు సేవలు స్మరించుకుంటూ ఘన నివాళులు.



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్ 28 (సూర్యరేఖ)** భారతదేశ మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి అనేక సేవలు అందించారని బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ డివిజన్ అధ్యక్షులు పట్లూరి రఘు అన్నారు.తెలంగాణ భవన్ లో పి.వీ నరసింహారావు జయంతి కార్యక్రమంలో పి.వీ చిత్రపటానికి అయన కుమార్తె ఎమ్మెల్సీ వాణిదేవి,మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య తో కలిసి కార్వాన్ డివిజన్ అధ్యక్షులు పట్లూరి రఘు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కార్వాన్ డివిజన్ అధ్యక్షులు పట్లూరి రఘు మాట్లాడుతూ...దేశ ప్రధాని పదవిని అధిష్టించిన మొదటి ఒకే ఒక్క తెలుగువాడు పీవీ నరసింహారావు అని గుర్తు చేశారు.దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి అనేక సేవలు అందించారని, మనందరం ఎంతో గర్వించాల్సిన విషయమని గుర్తు చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ..



**నిజాంపేట,జూన్28(సూర్యరేఖ)**సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రానికి చెందిన అనుపాటి శిరీష,కు రూ.32 వేల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కాగా శనివారం బాధిత కుటుంబానికి చెక్కును అందించారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కొమ్మటబాబుఉపాధ్యక్షులు నాగ రాజు పంజా మహేందర్,సిద్ధ గౌడ్,వై.వెంకటేశం వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్ గరుగుల శ్రీనివాస్,లీడర్ఎల్లం,సూరా రాములు సుధాకర్,జాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

ఉప్పల్ బగాయత్ విద్యుత్ శాఖ ఏఈ బి.కిరణ్ కుమార్ రెడ్డి




**ఉప్పల్,జూన్ 28 (సూర్యరేఖ)** శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 29వ తేదీ ఆదివారం 11 కె.వి.నవభారత్ లీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ బగాయత్ విద్యుత్ శాఖ ఏఈ బి.కిరణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఆ సమయంలో డిఎస్ఎల్ మాల్ లైన్,గేమ్ పాయింట్ లైన్,ఈనాడు ఆఫీస్ లైన్, నవభారత్,చెమ్ వేద అశోక్ లేలాండ్,మోడ్రన్ బేకరీ లైన్,ఎన్ ఆర్ వి బేరింగ్స్ అమృతాంజన్ కంపెనీ ఉప్పల్ పారిశ్రామిక వాడ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.11 కెవి జెర్సీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు.ఆ సమయంలో లక్ష్మీనారాయణ కాలనీ అభయాంజనేయస్వామి టెంపుల్ లైన్,బాబా ఆటో కంపెనీ,ఎగ్ వుడ్ స్వామి అండ్ సన్స్ కంపెనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు.వ్యాపారస్తులు పారిశ్రామికవేత్తలు విద్యుత్ వినియోగదారు లుతమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏ.ఈ బి.కిరణ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఎమర్జెన్సీకి 50 ఏండ్లు..భారత ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయం





**ప్రజల హక్కులను కాలరాసిన ఇందిర సర్కారు..**
**చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వరరెడ్డి**

**ఉప్పల్,జూన్28(సూర్యరేఖ)** ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి మచ్చగా నిలిచిన ఎమర్జన్సీ విధించి 2025 జూన్ 25 నాటికి 50 ఏళ్లు పూర్తయ్యాయి.ఈ సందర్భంగా జిల్లా బిజెపి ఇన్చార్జ్ అధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిజాంపేట్,బాచుపల్లిలో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వరరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎమర్జెన్సీ కాలంలో ఇందిర నిరంకుశ పాలన దేశ ప్రజలలో భయోత్పాతాన్ని సృష్టించిందన్నారు.1975లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి, ప్రజల హక్కులను కాలరాసిన ఘటనను గుర్తు చేశారు.ఈ సంఘటన ప్రజాస్వామ్యంపై దాడిగా నిలిచి,దేశిని గాఢంగా కలచివేసింది.ఎమర్జన్సీ కాలంలో రాజకీయ నేతలు,సామాజిక కార్యకర్తలు విద్యర్థులు సాధారణ పౌరులు జైలు శిక్షలు అనుభవించారు. ప్రజాస్వామ్య స్థాంభాన్ని నిర్బంధించిన ఈ చర్య,భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా జరిగిన అతిపెద్ద ద్రోహంగా చరిత్రకారులు అభివర్ణిస్తారు.పత్రికా స్వేచ్ఛను అణచివేయడం వ్యక్తిగత హక్కులను హరించడం ద్వారా అప్పటి ప్రభుత్వం ప్రజల గొంతును నొక్కింది. ఇందిరాగాంధీ నియంత పాలనలో ఎమర్జెన్సీలో దేశ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు.దేశంలో జరిగిన భయానక పరిస్థితులను వివరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ప్రేమ్ సింగ్ రాథోడ్ కొల్లి మాధవి,రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పరెడ్డి,రాష్ట్ర నాయకులు తాండూరి శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధిన్ చిల్కానగర్ డివిజన్ నుంచి బిజెపి సీనియర్ నాయకులు కాంటెస్టడ్ కార్పొరేటర్ మాజీ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్,డివిజన్ అధ్యక్షులు డప్పు దత్తసాయి ప్రధాన కార్యదర్శులు తన్నీరు కొండల్ రావు పెరుమాళ్ శివకుమార్, ఉపాధ్యక్షులు పిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## దేవర వంశీ చొరవతో చక చక పారిశుద్ధ్యం, రోడ్లు మరమ్మత్తు పనులు..



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్28(సూర్యరేఖ)** బోనాలు పండుగ దృష్టిలో ఉంచుకుని జీహెచ్ఎంసీ అధికారులతో చర్చించి ప్రత్యేకంగా సిబందితో గుడిమల్కపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రధాన బస్తీలలో పారిశుధ్య పనులు,రోడ్డు మరమ్మత్తు పనులు భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ చక చక చేయించించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో గుడిమల్కపూర్ డివిజన్ నాయకులు సందేశ్ యాదవ్,సుధాకర్ యాదవ్,ముకేష్ సాగర్ తదితరులు పాల్గొని సహాయ సహకారాలు అందించారు.

## నిరుపేదల ఇంటి కలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

**13వ వార్డు మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ వల్లనే మాకు న్యాయం జరిగింది..**
**లబ్ధిదారుల ఆనందం**







**బెల్లంపల్లి,జూన్28(సూర్యరేఖ)**ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదల ఇంటి కలను ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తుందని లబ్ధిదారులు పేర్కొన్నారు.బెల్లంపల్లి పట్టణం13వ వార్డులో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గులు పోసి పనులు చేపట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నిరుపేదల ఆనందంతో ఉన్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఎన్నో పథకాలు అమలు చేస్తుందని నాయకులు బండి ప్రభాకర్ తెలిపారు.

# కాసింపూర్ నుండి తిప్పనగుళ్ల వరకు రోడ్డు ప్రారంభించేదెప్పుడు.?





**శిలాఫలకాలకే పరిమితమవుతున్న అభివృద్ధి పనులు..**

**నిజాంపేట,జూన్28(సూర్యరేఖ)** మండల పరిధిలోని కాసింపూర్ గ్రామం నుండి తిప్పనగుళ్ల గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు రూ 1.60 లక్షలతో నిధులు మంజూరు కాగా గత సంవత్సరం అక్టోబర్ నెలలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఇప్పటికీ వరకు రోడ్డు పనులు ప్రారంభించలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ వర్షాకాలం రైతులకు వాహనదారులకు రోడ్డు బాగోలేక తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నయన్నారు. బీటీ రోడ్డు పనులు ప్రారంభించినట్లయితే కాసింపూర్ తిప్పనగుళ్ల గ్రామాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.రోడ్డు కోసం నిధులు మంజూరైన తర్వాత రోడ్డు పనులు ప్రారంభించడంలో కాంట్రాక్టర్ ఎందుకు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారో అని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.ఇకనైనా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,స్పందించి రోడ్డు పనులు ప్రారంభించేలా చూడాలని ఇరు గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

## వర్షాకాలం నేపథ్యంలో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు..

**రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్**





**రాజేంద్రనగర్,జూన్28(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి నిరంతరం పని చేస్తామని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ అన్నారు.డ్రైనేజీ సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. శనివారం ఉప్పరపల్లి లోని నాయుడు కాలనీలో ఆయన డ్రైనేజీ ప్యాచ్ వర్క్ పనులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన పనుల నాణ్యతను సమీక్షించారు.అవసరమైన చోట్ల తక్షణమే మరమ్మతులు చేయాలని అధికారులకు సూచించారు.ప్రజల సౌకర్యార్థం,మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ కోసం ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కమిషనర్ డ్రైనేజీ ప్యాచ్ వర్క్ పనులను పరిశీలించి,సంబంధిత అధికారులకు పనులు నాణ్యతతో చేయాలని,పనులు వేగంగా పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు.అసౌకర్యం కలగకుండా చూడాలని వివరించారు.ఎక్కడైతే మరమ్మతులు అవసరమో వెంటనే పూర్తిచేయాలని సూచించారు.ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు,అధికారులకు ఆదేశించారు.ఈ పనుల ద్వారా డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడుతుందని ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందుతాయని డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ తెలిపారు.వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు డ్రైనేజీ సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు.అందుకే సిబ్బందితో ప్రత్యేకంగా డ్రైవ్‌లు నిర్వహించి ప్యాచ్ పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడ ఏ సమస్య ఎదురైనా సిబ్బంది దృష్టికి తేవాలని నిరంతరం అందుబాటులో సిబ్బంది ఉంటారన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన





**ఉప్పల్,జూన్28 (సూర్యరేఖ)** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం కళాశ్రీష్టి డాన్స్ అకాడమీ సుష్మ ఉదయ్ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.నాట్యారంభ శ్లోకాలు, వినాయక కౌతం పుష్పాంజలి శ్లోకాభినయం, మోదమున బ్రహ్మాంజలి,పూజ నృత్యం,కీర్తింతు నర్తన అష్టలక్ష్మి స్వాగతం కృష్ణ,గరుడ గమన, కంజదళయాదాక్షి ముద్దుగారేయ్ యశోద కృష్ణం కలయసఖి బ్రహ్మమొక్కటే కళింగ నర్తన తిల్లాన అంశాలను జీవాంశి త్రిభువన ఆయుషి ఆరుషి, ఆరాధ్య తేజశ్రీ శ్రీనిధి ప్రణతి ఉషశ్రీ భావన అనికా జైత్రీ అమోళిక సుహాని సాయికీర్తి నైనా సునీల్ నివేదిత కీర్తన సుమేధ హర్షిని భావన,సరయు మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.డాక్టర్ గిరిజ కృష్ణన్ భార్గవి పగడాల,లక్ష్మి,శ్రీమతి అమ్మన్న రాణి లు ముఖ్యఅతిధులుగా విచ్చేసి కళాకారులకు ఉమాదేవి మెమోరియల్ అవార్డు హేమ మెమోరియల్ అవార్డులను ఇచ్చి అభినందించారు.

# కదలని బొమ్మకు కవితలు చెప్పినా దండగే

**తీహార్ జైల్లో చిప్ప కూడు తిన్నా ఇంకా జ్ఞానం రాలేదా..**
**టీడీపీ పాఠాలతో పైకొచ్చిన వారే కేసీఆర్,రేవంత్ రెడ్డి**
**చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత కవితకు ఉందా.?**
**కవిత వ్యాఖ్యలపై టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ సంజయ్ కుమార్ ఆగ్రహం.**



**మందమర్రి,జూన్28(సూర్యరేఖ)** పరిపాలనాదక్షుడిగా భారత దేశంలోనే పేరు గాంచిన ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని విమర్శించే స్థాయి తెలంగాణ జాగృతి మహిళా నాయకురాలు కవితకు లేదని టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ బి.సంజయ్ కుమార్ విమర్శించారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. బనకచర్ల వ్యవహారంపై స్పందిస్తూ కవిత వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ దందాలో దేశ వ్యాప్తంగా తెలంగాణ పరువు తీసి తీహార్ జైలులో నెలల తరబడి చిప్పకూడు తిన్న కవిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై విమర్శలకు దిగడం అవివేకం అన్నారు. సముద్రంలోకి వృధాగా పోతున్న గోదావరి వరద నీటిని పట్టుకుని రాయలసీమ,పల్నాడు ప్రాంతాలకు సాగునీరు తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ తాజా ప్రభుత్వ నిర్ణయం ద్వారా పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు పరిపాలనా శక్తిని అందిస్తూ,రాష్ట్రం జల స్వావలంబన దిశగా ముందడుగు వేసేందుకు ఉపక్రమించిన నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయంగా జరుగుతున్న విమర్శ,ప్రతి విమర్శలు ప్రజలకు సముచితంగా తెలిసే ఆస్కారం ఉండాలన్నారు. దీనిపై అర్థవంతమైన చర్చ జరగాల్సి ఉండగా ఇవేమి పట్టించుకోకుండా మనది మంగళవారం మందిది సోమవారం అన్నట్లుగా బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలు గాడి తప్పుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర జలశక్తి వనరుల శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,లు కూడా ఫిర్యాదులు చేశారని దీనిపై సమాలోచనలు జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వంతో పాటు న్యాయస్థానాలు ఈ అంశంలో న్యాయం చేయడానికి సిద్ధంగా ఉంటాయని ఇవన్నీ పెట్టుకొని బనకచర్లపై రాజకీయంగా లబ్ధి పొందేందుకు కవిత మాట్లాడుతున్న తీరు హాస్యాస్పదమని విమర్శించారు."కదలని బొమ్మకు కవితలు చెప్పినా.. మారని మనిషికి నీతులు చెప్పినా ఒకటేనని" ఆ విషయం కవిత విషయంలో రూడీ అవుతుందని సెటైర్స్ ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడుని విమర్శించే ముందు కవిత ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు.తెలంగాణ సమాజంలో లిక్కర్ చిచ్చు పెట్టిన కవిత సొంత కుటుంబాన్ని కూడా వదలకుండా చిచ్చుపెట్టి అటు పార్టీలో ఇటు సమాజంలో ప్రకంపనలు రేపుతూ రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ఘాటుగా స్పందించారు. రాయలసీమను రతనాలసీమగా మార్చుతామని చెప్పింది కవిత తండ్రి కేసిఆర్ కాదా అని ఆయన ప్రశ్నించారు.రోజా ఇంటికి కెసిఆర్ ఆయన సతీమణితో పాటు కూతురు కవిత వెళ్లి చాపల పులుసు తినలేదా అని ఆయన ప్రశ్నించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి కవిత మాట్లాడితే బాగుంటుందని బక్కని నర్సింలు డిమాండ్ చేశారు. కాలేశ్వరం అక్రమాలపై కెసిఆర్,మీ బావ హరీష్ రావుల తీరుపై నోరు విప్పితే బాగుంటుందని ఆయన కోరారు.అదేవిధంగా కవిత సోదరులు కేటీఆర్ ఈ ఫార్ములా రేస్,డ్రగ్స్ దందా,ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కవిత స్పందిస్తే ప్రజలు హర్షిస్తారని ఆయన స్పష్టం చేశారు.లిక్కర్ దందాలో తీహార్ జైలులో చిప్పకూడు తిని హైదరాబాద్ బిర్యానీ రుచి గురించి మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.తెలంగాణ రాష్ట్రాన్ని గత పదేళ్లు విధ్వంసం చేసి అన్ని విధాల రాష్ట్రాన్ని అప్పుల్లో నెట్టిన కేసీఆర్ పాలన గురించి ఎన్నో కథలు చెప్పవచ్చని ప్రజలు ఇంకా చెప్పుకుంటున్నారని బక్కని విమర్శలు గుప్పించారు.తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పాఠాలు నేర్చుకుని కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారని,ఇదే పార్టీ నుండి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యారని పార్టీ ఎందరికో రాజకీయ భిక్ష పెట్టిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ సెంటిమెంట్ పేరిట అధికారంలోకి వచ్చి అనేక కుంభకోణాలు చేసిన కుటుంబానికి అంతకుమించి ఏం తెలుస్తుందని కవితను ఉద్దేశించి విమర్శించారు.ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని మెదలుకోవాలని హితవు పలికారు.ఈ సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ పేరు ఉండగా,ఇందిరమ్మ పేరు దండగ





కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్

**ఉప్పల్,జూన్28(సూర్యరేఖ)** అన్నపూర్ణ క్యాంటీన్ (రూ.5 భోజన పథకం) పేరును కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా క్యాంటీన్ పేరుగా మారుస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ ట్యాంక్ బండ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బనాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ. అన్నపూర్ణ క్యాంటీన్ పేరు మార్పులు వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.లేదంటే హైదరాబాద్ నగర ప్రజలు వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్,సోషల్ మీడియా నాయకులు బింగి శ్రీనివాస్ శ్యామ్ బంటిగౌడ్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో ఓ ఇంట్లో గంజాయి మొక్కల పెంపకం..పోలీసుల అదుపులో నిందితుడు



**శంషాబాద్,జూన్ 28(సూర్యరేఖ)** శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి నయా సాగుకు తెరలేపాడు.ఊటుపల్లి గ్రామంలోని డైమండ్ ఎస్టేట్ కాలనీలో తన ఇంట్లోని ఖాళీ ప్రదేశం లో తార్కేశ్వర్ సింగ్ అనే వ్యక్తి గంజాయి మొక్కలు పెంచుతున్నాడు.సమాచారం అందుకున్న పోలీసులు అతని ఇంటిపై దాడులు నిర్వహించి గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని అతని అదుపులోకి తీసుకున్నారు.సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..ఈనెల 26వ తేదీన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊటుపల్లి గ్రామంలోని డైమండ్ ఎస్టేట్ కాలనీలో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి కూరగాయల మొక్కలతోపాటు గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు సమాచారం అందింది.ఎస్సై వెంటనే ఆ విషయాన్ని శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లారు. నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఊటుపల్లి గ్రామ పరిధిలోని డైమండ్ ఎస్టేట్ కాలనీలో ఇంటి పక్కన ఓ వ్యక్తి వ్యక్తి రహస్యంగా గంజాయి మొక్కలను,కూరగాయల మొక్కలతో పాటు సాగు చేస్తున్నట్లు గుర్తించారు. తార్కేశ్వర్ సింగ్ (49)అనే వ్యక్తితో పాటు అతని భార్య బిమల్ సింగ్, కుమారుడు బంటీ సింగ్ కుమార్తె రూపాలి సింగ్,లు గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ నివసిస్తున్నారు. పోలీసులు తారకేశ్వ ర్ సింగ్‌ను అరెస్టు చేసి విచారించగా గత కొంతకాలం క్రితం బీహార్ రాష్ట్రం నుంచి శంషాబాద్‌కు వలస వచ్చి శంషాబాద్ పట్టణంలోని కోమటి బస్తీలో నివాసం ఉంటున్నారు. నిందితుడు బీహార్ రాష్ట్రం దర్భంగా జిల్లా,సిసో గ్రామానికి చెందినవాడిగా వెల్లడించాడు.కూలీ పని చేస్తు చాలా సంవత్సరాల నుండి ఖైనీ,గుట్కా,జర్దా తినడం అలవాటు ఉంది.గత ఏడాది క్రితం శంషాబాద్ లోని మధురానగర్‌లోని స్ట్రీట్ నంబర్ 5 వద్ద సాయిబాబా హోటల్ పేరుతో ఒక కర్రీ పాయిం ట్‌ను ప్రారంభించాడు. అక్కడ పని చేస్తూనే 8 నెలల క్రితం అతను తన కుటుంబ సభ్యులతో కలి సి కోటేశ్వర్‌రావు అనే వ్యక్తి నుండి డైమండ్ ఎస్టేట్ కాలనీ,ఊట్‌పల్లి గ్రామంలో ఇల్లు కొనుగోలు చేశారు. ప్రస్తుతం తన కుటుంబ సభ్యులతో కలిసి అక్కడి నివసిస్తున్నారు.తన ఇంట్లోనే మొక్కలు పెంచుకోవాలని నిర్ణయించుకొని గంజాయి మొక్కలను పెంచుతూ వాటి ఆకులను తింటూ మత్తులోకి జారుకుంటున్నట్లు తెలిపారు.దీంతో అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కోల్‌కతా లాకాలేజీ గ్యాంగ్‌రేప్ కేసులోని నిందితులను బహిరంగంగా ఉరితీయండి.

భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారి రాధిక



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్ 28 (సూర్యరేఖ)** కోల్‌కతా లా కాలేజీ గ్యాంగ్‌రేప్ కేసులోని ముగ్గురు నిందితులు మోనోజిత్ మిశ్రా(31),జైబ్ అహ్మద్(19),ప్రమిత్ ముఖోపాధ్యాయ(20) వీరు అదే న్యాయ కళాశాల మాజీ విద్యార్థులు కోల్‌కతాలోని కస్బాలోని లా కాలేజీలో బుధవారం సాయంత్రం విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచారం ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని,నిందితులను బేషరతుగా ఉరిశిక్ష అమలు చెయ్యాలని భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారి రాధిక డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బండారి రాధిక మాట్లాడుతూ. కోల్‌కతా లాకాలేజీ గ్యాంగ్‌రేప్ కేసు ప్రభుత్వ అసమర్ధత పాలనను ఎత్తి చూపుతున్నాడని అన్నారు.కోల్‌కతా లా కాలేజీ గ్యాంగ్‌రేప్ కేసులో నిందితుల్లో ఒకరిగా పేర్కొనబడిన మోనోజిత్ మిశ్రా న్యాయ కళాశాల పూర్వ విద్యార్థి అని,తృణమూల్ కాంగ్రెస్ ఛత్ర పరిషత్,కళాశాల తృణమూల్ స్టూడెంట్స్ యూనియన్‌తో అనుబంధం కలిగి ఉన్నారని ఓ నివేదిక పేర్కొందని,మిశ్రాకు కాలేజీ పాలకమండలితోనూ,కాలేజీ అధికారులతోనూ సన్నిహిత సంబంధాలున్నాయని ఆ నివేదిక పేర్కొందన్నారు.మరో సంఘటన పునరావృతం కాకుండా వుండాలంటే నిందితులను బేషరతుగా ఉరిశిక్ష అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు.

## యూత్ లీడర్ ప్రభాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన త్రిష దామోదర



**అందోల్,జూన్28(సూర్యరేఖ)** రాయికోడ్ మండలం యూత్ అధ్యక్షులు అవుసలి ప్రభాకర్ సింగితం జన్మదిన వేడుకలు సంగారెడ్డిలోని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ నివాసంలో త్రిష దామోదర కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి అక్షింతలతో ఆశీర్వదించటం జరిగింది.ప్రభాకర్ కుటుంబానికి ఆ దేవుడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో పిల్ల పాపలతో చల్లగా చూడాలని వచ్చిన ప్రతి ఒక్కరు ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ బాలయ్య, మల్లేశం అన్నా,రఫిక్,ప్రశాంత్ ముదిరాజ్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కృష్ట సేవ పథకానికి ఎంపికైన రామగుండం సిపి..



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,జూన్ 28 (సూర్యరేఖ)** పోలీస్ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు కేంద్ర ప్రభుత్వం అందజేసిన ఉత్కృష్ట సేవా పథకానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబార్ కిషోర్ జూ ఎంపికైనారు.2009 ఐపీఎస్ బ్యాచ్ కి చెందిన ఇతను వివిధ హోదాలలో సుదీర్ఘకాలం వృత్తిపరమైన నైపుణ్యంతో విధులు నిర్వర్తించి కేంద్ర ప్రభుత్వం ద్వారా రామగుండం పోలీస్ కమిషనర్ కు శనివారం ఉద్యోగులు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# జూలై 3వ తేదీన ఇండియన్ క్రిస్టియన్ భక్తి దినోత్సవం

**హైదరాబాద్,జూన్28 (సూర్యరేఖ)** యేసుక్రీస్తు ప్రభువుతో కలిసి జీవించి,సువార్త పరిచర్య చేసిన 12 మంది శిష్యలలో ఒకరైన పరిశుద్ధ తోమా క్రీస్తు శకం 52లో మన బారతదేశానికి వచ్చారు. తమిళనాడు సెయింట్ థామస్ చర్చి ప్రారంబించి అనేకులను క్రైస్తవులయ్యారు. సికింద్రాబాద్ క్రిస్టియన్ ప్రెస్ క్లబ్ లో శనివారం సమావేశంలో ఎస్ పిజి చర్చి మెంబర్,ఎన్ జి ఓ నెట్ వర్క్ చైర్మన్,ఎడ్వర్డ్ సామ్యేల్ మాట్లాడుతూ... సెయింట్ తోమా వర్ధంతి సందర్భంగా వచ్చే నెల జూలై 3 ను "ఇండియన్ క్రిస్టియన్ దే" క్రైస్తవు లందరూ ఘనంగా జరుపుకోవాలని పిలుపు నిచ్చారు. రోమన్ కాథలిక్ చర్చి ,ప్రొటెస్టెంట్ చర్చిలు సి యస్ ఐ,మెథడిస్ట్ యం.బి,హెబ్రోన్, బాప్టిస్ట్ పెంతెకోస్తు లూథరన్ బ్రదరన్ సాల్వేషన్ ఆర్మీ కల్వరిటెంపుల్,జెసియన్ఎం,స్టీఫెన్ పాల్, ఇండిపెండెంట్ చర్చిల పాస్టర్లందరూ ఈనెల 29వ ఆదివారం తేదీ చర్చిలలో ప్రకటన చేయాలని కోరారు.జూలై 3 రాష్ట వ్యాప్తంగా పాస్టర్ ఫెలోషిప్‌లు ఆయా ప్రాంతాల్లో పాస్టర్లు విశ్వాసులు అందరూ ఇండియన్ క్రిస్టియన్ డే వేడుకలు బహిరంగముగా జరిపి సువార్త ప్రకటించాలని ఈ మేరకు విజ్ఞప్తి లేఖలు అందజేశామని చెప్పారు.






# జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సైలేంద్ర సత్యనారాయణ**

**మందమర్రి,జూన్ 28(సూర్యరేఖ)** కార్మిక చట్టాలను రద్దు చేయడానికి నిరసిస్తూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జూలై 9న జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో విజయవంతం చేయాలని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సైలేంద్ర సత్యనారాయణ ఉపాధ్యక్షులు భీమనాధుని సుదర్శన్ లు పిలుపునిచ్చారు. ఏరియా స్టోర్స్ లో శనివారం నిర్వహించిన గేట్ మీటింగ్లో ఆయన కార్మికులను ద్దేశించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులపై ఉక్కు పాదం మోపుతుందని,దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఆందోళన కార్యక్రమాలకు సిద్ధంగా ఉండాలని వారు కోరారు. సింగరేణిలో ఏఐటి యుసి గుర్తింపు సంఘంగా ఎన్నికైన అనంతరం కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించామని తెలిపారు.కార్మిక కాలనీలలో నీటి ఇబ్బందులు తెచ్చేందుకు ఏరియాలో నూతనంగా రెండు పిల్లలకు వెళ్లిన ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా రానున్న 20 ఏళ్ల వరకు నీటి సమస్యలు ఉండవని వారు స్పష్టం చేశారు.కార్మికుల సౌకర్యార్థం సింగరేణి పాఠశాల మైదానంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం జరిగిందని,కార్మిక వాడల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని,ఇంకా కొన్ని కాలనీలలో డ్రైనేజీ పనులు పెండింగ్లో ఉన్నాయని త్వరలోనే పనులు పూర్తిచేయడం జరుగుతుందన్నారు.కార్పొరేట్ స్ట్రక్చర్ సమావేశంలో జరిగిన ఒప్పందాలను సింగరేణిలో వెంటనే అమలు చేసేలా యజమాన్యంపై ఒత్తిడి తీసుకొస్తున్నామని అన్నారు.కార్మికుల సొంతింటి కళ,పేర్క్ పై ఆదాయం పన్ను మాఫీ చేసేలా కృషి చేస్తున్నామని, దీనిలో భాగంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ ని కలిసి చర్చించడం జరిగిందని,మంత్రి సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. విజిలెన్స్ పేరిట పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను త్వరలోనే పరిష్కరించి వారికి ఉద్యోగాలు ఇప్పించేలా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా స్టోర్స్ కు చెందిన పలువురు కార్మికులు యూనియన్ లో స్వచ్ఛందంగా చేరగా వారికి కండువా కప్పి యూనియన్ లోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్,నాయకులు పి. బాణయ్య,సివి రమణ టి.తిరుపతి,ఎం. వెంకటేశ్వర్లు ఈ.రాజేశ్వరరావు ఎస్.ప్రభాకర్ ఫిట్ సెక్రటరీలు గాండ్ల సంపత్ మర్రి కుమార్,కలువల శ్రీనివాస్,కొత్తపల్లి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు



# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా శివరాంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల

**శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ..**

**వర్చసా సంస్థ సహకారంతో మౌలిక వసతుల కల్పన**

**రాజేంద్రనగర్,జూన్28(సూర్యరేఖ)**

రాజేంద్రనగర్ మండలంలోని శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కార్పొరేట్,ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సకల వసతులతో ముస్తాబు కాబోతుంది.ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేటుకు ఏ మాత్రం తీసిపోకూడదనే సంకల్పంతో స్వచ్ఛంద సంస్థలు,దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాల భవనాలతో పాటు వసతులను కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారు.అందులో భాగంగా శివరాంపల్లి పాఠశాలను బాగు చేసేందుకు వర్చసా మల్టీ నేషన్ సంస్థ ముందుకు వచ్చి పాఠశాలను రూ.3 కోట్లతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు పాఠశాలతో ఒప్పందం కుదుర్చుకుంది.ఒప్పందంలో భాగంగా దశలవారీగా అభివృద్ధి పనులు చేసేందుకు శనివారం శ్రీకారం చుట్టింది.పాఠశాల భవనానికి గ్రిల్స్ పెయింటింగ్,క్రీడా మైదానాన్ని మెరుగుపరిచేందుకు పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పడమటి శ్రీధర్ రెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా పడమటి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ...పిల్లల అవస్థలు,ఉపాధ్యాయుల ఆవేదనను గమనించిన సంస్థ పాఠశాల భవనంలో మౌలికవసతుల కల్పించేందుకు ముందుకు వచ్చారని అన్నారు. పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకొస్తే పాఠశాలలు మరింత మెరుగుపడుతాయన్నారు. సౌకర్యాలు కల్పిస్తే ఉపాధ్యాయులు కూడా మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహకరించిన వర్చసా వారి సేవలు గొప్పవాన్నారు.రెండు సంవత్సరాల నుండి సంస్థతో జరిగిన చర్చలో భాగంగా ఈ ఒప్పందం కుదిరిందాన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు సరళమ్మ పాధ్యాయులు రాజమహేందర్ రెడ్డి సుదర్శన్,వెంకటయ్య నరసింహ చారి అంజయ్య జనార్దన్ చారి తదితరులు పాల్గొన్నారు.





## నేడు రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక..

**రాజేంద్రనగర్,జూన్28(సూర్యరేఖ)** 1984-85వ విద్యా సంవత్సరంలో రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఈ నెల 29న ఆదివారం సమావేశం కానున్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్ పల్లి పిల్లర్ నెంబర్ 175 వద్ద గల ఇంపిరియా బ్యాంకెట్ హాల్ లో ఈ సమావేశం నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.తమకు చిన్ననాడు పాఠాలు చెప్పిన గురువులు అనంతరెడ్డి,శ్రీరామ మూర్తి,జంగయ్య,కమల, గాబ్రియేలమ్మ టీచర్లను పిలిచి ఈ సందర్భంగా సన్మానించడానికి సన్నాహాలు చేస్తున్నారు.ఆ నాడు కలసి చదువుకున్న 62 మంది విద్యార్థులు.22 మంది విద్యార్థినీలు ఈ పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనంలో తమ కుటుంబ సభ్యులతో కలసి ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకోనున్నారు. తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులతో పాటు ప్రస్తుతం రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న డాక్టర్ ఎం.సుగుణా రెడ్డి ఉపాద్యాయులు బాబురావును పిలిచి సన్మానించనున్నారు.భవిష్యత్తులో పాఠశాల ఆభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందచేయడానికి ఈ సందర్భంగా చర్చించనున్నట్లు తెలిపారు.

## మహా న్యూస్ పై బిఆర్ఎస్ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



**కామారెడ్డి,జూన్28(సూర్య రేఖ)** మహాన్యూస్ పై బిఆర్ఎస్ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ.. వాస్తవాలు చెప్తే దాడులు చేస్తారా,ప్రజాస్వామ్యంపై మీకు ఉన్న నిబద్ధత ఇదేనా ? అని ప్రశ్నించారు.అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్ చేసి ప్రజాస్వామ్యం గొంతు నొక్కారని,ప్రముఖుల వ్యక్తిగత గోప్యత తెలుసుకొని ఎందరో జీవితాలతో ఆడుకున్నారన్నారు.బీఆర్ఎస్ నాయకులు చేసిన పాపాలను బహిర్గతం చేస్తున్న మీడియాపై దాడి చేసి భయభ్రాంతులకు గురి చేద్దామనుకుంటున్నారన్నారు.పాపాలు పండాయని,మీరు చేసిన ఆగడాలు ఒక్కోక్కటిగా బహిర్గతం అవుతున్నాయన్నారు.మూల్యం చెల్లించక తప్పదన్నారు.జైలుకు వెళ్ళక తప్పదు అని బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు.

## అంగరంగ వైభవంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన...

**హాజరైన ఆవుల రాజిరెడ్డి....**







**శివంపేట,జూన్28(సూర్యరేఖ)** సోంపేట మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైనా నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు.మండల కేంద్రమైన శివ్వంపేటలో 40 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయి.శనివారం 22 మంది లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి హాజరై మాట్లాడుతూ..గత ప్రభుత్వం పేదలకు చేసింది ఏమీ లేదన్నారు.ఇల్లు మంజూరు కోసం కృషి చేసిన ఆవుల రాజిరెడ్డి,పులి మామిడి నవీన్ గుప్తాకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

**ఘనంగా మాజీ ప్రధాని జన్మదిన వేడుకలు...**

మండల కేంద్రమైన శివ్వంపేటలో మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహా రావు జయంతి వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,లక్ష్మీ కాంతారావు,మాధవరెడ్డి,కమల,సుధీర్ రెడ్డి,గడ్డమీది కృష్ణ గౌడ్,వారాల గణేష్,బిస్కుందు అంజయ్య,దావూద్,ఛాన్,పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి

**కాంగ్రెస్ ప్రభుత్వం ఒరగబెట్టిందేమి లేదు..**
**పరిపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం..**
**కాంగ్రెస్,బీఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు..**
**తిరిగి టీడీపీ వైపు చూస్తున్న ప్రజలు..**
**మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడం రామేశ్వర్ రావు**



**రాజేంద్రనగర్,జూన్28(సూర్యరేఖ)** తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడం రామేశ్వర్ రావు అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం డివిజన్ నెంబర్ 61 అత్తాపూర్ లో శనివారం తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడం రామేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో అత్తాపూర్ డివిజన్ కార్యవర్గ సభ్యులను ప్రతిపాదించారు. కార్యవర్గం అధ్యక్షులుగా అగ్గిశెట్టి బాలరాజు,ఉపాధ్యక్షులుగా కుమ్మత కొండారెడ్డి ప్రధాన కార్యదర్శిగా బర్ల జంగయ్య నిర్వహణ కార్యదర్శులుగా సోమారం మహేష్ కుమార్ గుడిసెల ఆంజనేయులు గౌడ్,పి చంద్రశేఖర్ పాండు కార్యదర్శులుగా కరిమల్ల మురళీధర్ రావు దూసరి రమేష్ గౌడ్,కోటేశ్వరరావు,కోశాధికారిగా రాచూరి బాలప్పలను ప్రతిపాదించారు. ఈ సమావేశానికి పరిశీలకులుగా గూడెపు రాఘవులు,కత్తి దామోదర్ రావు,శ్రీనివాసరెడ్డిలు హాజరయ్యారు. ఈ ప్రతిపాదనను రాష్ట్ర కార్యాలయానికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మేడం రామేశ్వర్ రావు మాట్లాడుతూ. రాష్ట్రంలో ప్రజలు బీఆర్ఎస్ కాంగ్రెస్ పాలనలతో విసిగిపోయారన్నారు. ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని మేడం రామేశ్వర్ రావు అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో టీడీపీ జెండా తెలంగాణలో ఎగురుతుందన్నారు. పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి కలిసికట్టుగా పని చేస్తామన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్,బీఆర్ఎస్ పాలకులు పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. తిరిగి ప్రజలు టీడీపీ పార్టీ అవసరాన్ని గుర్తుచేసుకుంటున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపీ హయాంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుండటంతో తిరిగి చంద్రబాబునాయుడు సారధ్యంలో తెలంగాణ రాష్ట్రంలోనూ పోటీ చేయాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈ మేరకు నూతన కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్. చంద్రశేఖర్ రెడ్డి,సోమారం రాజ్ కుమార్ రమేష్,అమర్నాథ్ రెడ్డి,వెంకటేష్,ఎండి. ఆజాం కార్యకర్తలు సభ్యులుగా ఎం.జయవంత్ రావు,రాగి వీళ్ళ రాము,భార్గవ్,సభ్యులు ఎం.సుధాకర్,ఎం నటరాజ్,సభ్యులుగా ప్రతిపాదించారు.

# రాజేంద్రనగర్ కోర్టులో ఎంఎస్ఎస్ లా కళాశాల ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సహాయ సేవల కార్యక్రమం

**కళాశాల డైరెక్టర్ డాక్టర్ వందన సాంబా, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదిల్,సీనియర్ న్యాయవాది కే.సంతోష్ కుమార్,లు**




**రాజేంద్రనగర్,జూన్28(సూర్యరేఖ)**ఎంఎస్ఎస్ కళాశాల తరపున పేదరికం దిగువన ఉన్న వ్యక్తుల కోసం ఉచిత న్యాయ సహాయ సేవలను అందించడం అనేది ఒక మంచి కార్యక్రమమని కళాశాల డైరెక్టర్ డాక్టర్ వందన సాంబా ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదిల్,సీనియర్ న్యాయవాది కే.సంతోష్ కుమార్,లు అన్నారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ రాంబాగ్ గ్రౌండ్ లో ఎంఎస్ఎస్ లాకాలేజ్ ఆధ్వర్యంలో ఉచిత న్యాయం సహాయ సేవలను అందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ. ఇది చట్టపరమైన సహాయం అవసరమైన వ్యక్తులకు న్యాయాన్ని పొందేందుకు సహాయపడుతుందన్నారు. కాలేజీలు సామాజిక బాధ్యతలో భాగంగా, పేదరికం దిగువన ఉన్నవారికి ఉచిత న్యాయ సహాయ సేవలను అందించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇది చట్టపరమైన సహాయం కోసం ఆర్థికంగా వెసులుబాటు లేని వ్యక్తులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వారు తమ హక్కులను తెలుసుకోవడానికి న్యాయాన్ని పొందడానికి ఈ సేవలు సహాయపడతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. పేదరికం కారణంగా న్యాయానికి దూరమయ్యే వ్యక్తులకు కూడా న్యాయం అందుబాటులోకి వస్తుందన్నారు. సమాజంలో అసమానతలను తగ్గించడానికి సామాజిక న్యాయాన్ని నెలకొల్పడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని వివరించారు. న్యాయ విద్యార్థులు క్షేత్రస్థాయిలో అనుభవాన్ని పొందుతారని, ఇది వారి చదువుకు,భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రజలలో న్యాయపరమైన అవగాహన పెంచడానికి సహాయపడుతుందన్నారు. అనంతరం అత్తాపూర్ కార్పొరేటర్ ఎం.సంగీత గౌరీశంకర్ మాట్లాడుతూ...బస్తీలలో ప్రజలు తమ హక్కులను తెలుసుకునేలా ఈ రకమైన న్యాయ శిబిరాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. ఈ మేరకు కళాశాల చూపిన చొరవను అభినందించారు.

# కుల్సుంపురా మున్సిపల్ పార్కు అభివృద్ధికై కుటుంబ సమేతంగా పని చేస్తాం





**వాకర్స్ అసోసియేషన్.**

**నాంపల్లి, హైద్రాబాద్,జూన్28(సూర్యరేఖ)** వాకర్స్ అసోసియేషన్ కుల్సుంపురా పార్క్8వ వార్షికోత్సవం సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ కుల్సుంపురా పార్క్ వ్యవస్థాపక సభ్యుడు జొన్నకుంటి మధుసూధన్ సభ్యుల బృందం మొక్కలు నాటి ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా జొన్నకుంటి మధుసూధన్ మాట్లాడుతూ...మా పార్కులో వాకర్స్ అసోసియేషన్ కుల్సుంపురా పార్క్ ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించి మేము సమాజానికి జట్టుగా అందించిన మా పురోగతి,చిరస్మరణీయ ప్రయాణం గురించి మేము గర్విస్తున్నామన్నారు. కుల్సుంపురా మున్సిపల్ పార్కు అభివృద్ధి కోసంమై వాకర్స్ అసోసియేషన్ కుల్సుంపురా పార్క్ సభ్యులం కుటుంబ సమేతంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సంద శ్రీధర్ సాగర్,సలహాదారు నరసింహా చారి ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత్ యాదవ్,కోశాధికారి మనోజ్,జాయింట్ సెక్రటరీ శ్రీశైలం,సంస్థ కార్యదర్శి దావత్ నర్సింహ,కార్యనిర్వాహక సభ్యులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీకి రుణపడి ఉంటాం

**ఆకుల రవికుమార్**



**కామారెడ్డి,జూన్28(సూర్య రేఖ)** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఆరో వరుడు సారంపల్లి గ్రామంలో ఊరడమ్మ వీధిలో గత సంవత్సర కాలంగాలో వోల్టేజ్ కారణంగా కారణంగా గల్లీలో ఇబ్బంది ఏర్పడింది. ఈ విషయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ దృష్టికి ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్ తీసుకెళ్లారు. వెంటనే షబ్బీర్ అలీ స్పందించి 25 అప్సర సింగిల్ ఫేస్ బుడ్డీని ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారికి ఫోన్ చేసి ఇవ్వవలసిందిగా తెలిపారు. దీంతో డిపార్ట్మెంట్ వారు డి కళ్యాణ చక్రవర్తి ఏఈ శ్రీనివాస్,లైన్ ఇన్స్పెక్టర్ బాలయ్య,లైన్మెన్ రవీందర్,హెల్పర్ సాగర్లు శనివారం నాడు ఆరో వార్డులో విధించారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల రూప,రవికుమార్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి



**కామారెడ్డి,జూన్28(సూర్య రేఖ)** పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో తరగతి గదులను పరిశీలించి పదవ తరగతి విద్యార్థులకు కాసేపు గణితం బోధించారు. విద్యార్థులచే బోర్డు మీద లెక్కలు చేయించారు. పదవ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించేలా ప్రతి విద్యార్థి ప్రత్యేక దృష్టి సారించి కష్టపడి చదవాలని సూచించారు. పాఠశాల మైదానం పరిశీలించి శారీరకంగా మానసికంగా,ఆరోగ్యంగా ఎదిగేందుకు చదువుతోపాటు ప్రతి విద్యార్థి క్రీడలలో తప్పక పాల్గొనాలని సూచించారు. ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,ఇతర సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలని సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని,అలాగే సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాఠశాల పరిసర ప్రాంతాలను,టాయిలెట్స్ కూడా శుభ్రంగా ఉంచాలని తెలిపారు. అలాగే పాఠశాలలోని అందరి విద్యార్థులు స్కూల్ యూనిఫామ్ ధరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తదితరులు ఉన్నారు.

## ఉరి వేసుకుని యువకుడు మృతి



**ముస్తాబాద్,జూన్28(సూర్య రేఖ):** ఉరి వేసుకుని యువకుడు మృతి చెందిన ఘటన ముస్తాబాద్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం..ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన బద్ది పడిగే అజయ్ శనివారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో ప్యాన్ కు ఉరి వేసుకుని మృతి చెందాడు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

# మణికొండలో అభివృద్ధి పనుల్లో నాణ్యతలోపాలు

**రోడ్డు వేసిన ఆరు నెలలకే పాడైన రోడ్డు**
**మండిపడ్డ బీఆర్ఎస్ నాయకులు**

**రాజేంద్రనగర్,జూన్28(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత కొరవడుతుందని మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు.మణికొండ మున్సిపాలిటీ కౌన్సిల్ హయాంలో గత డిసెంబర్ 13న ఫ్రెండ్స్ కాలనీలో రోడ్డు వేయడానికి ప్రారంభోత్సవం చేశారని,ఆ రోడ్డును తూ..తూ..మంత్రంగా నాసిరకంగా చేపట్టడంతో ఆరు నెలలకే పాడైనట్లు గుర్తించారు.అంతేకాకుండా కొత్తగా వేయడానికి పూనుకోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.ఆరు నెలలకే కొత్త రోడ్డు పాడైపోవడం ఏంటని ప్రశ్నించారు.గడిచిన 6నెలల కాలంలో డ్రైనేజ్ కవర్ లు పాడైపోవడం,తిరిగి కొత్తవి వేయడం,రెండు,మూడు పర్యాయాలుగా అవుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.అయినా అధికారులకు చీమకుట్టినట్లుగా లేదని అన్నారు.మామూళ్ల కక్కుర్తితో పనులు అడ్డగోలుగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.





నాసిరకం పనులు చేయడం ఎందుకు,తిరిగి ఎందుకు తొవ్వడం అని ప్రశ్నించారు.ఇప్పటికైనా అధికారులు సమస్యకు పరిష్కారం చూపాలని ఇలాంటి నిర్లక్ష్య ధోరణి పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుట్టమీది నరేందర్,అందె లక్ష్మణ్ రావు,బుద్ధోలు బాబు మహేశ్వరం బాబు రావు,సంగం శ్రీకాంత్,కిరణ్ యాలాల,మహమ్మద్ ఆరీఫ్,సుమనళిని,భాను చందర్,మాల్యాద్రి నాయుడు,బిట్లోగు రాజు శ్రీనివాస చారి,గోరుకంటి విఠల్,బొడ్డు శ్రీధర్ రమణ మూర్తి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాల్ రెడ్డి కుమారుడు సిద్దార్థ్ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు





**అందోల్,జూన్28(సూర్యరేఖ)** ఖాంజామల్పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, లోటస్ లీఫ్ అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ శ్రీపాల్ రెడ్డి కుమారుడు సిద్ధార్థ్ రెడ్డి జన్మదిన వేడుకలు కిష్టారెడ్డిపేట అయన స్వగృహంబున జరపడం జరిగింది.ఈ వేడుకకి సిద్ధార్థ్ రెడ్డి మిత్రులు శ్రేయభిలాషులు పాల్గోని ఆశీర్వధించి సిద్దార్థ్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి కుటుంబానికి ఆదేవుడు ఆయురారోగ్యాలతో చల్లగా నిండు నూరేళ్లు చూడాలని అశర్వదించి భోజన తాంబూదలను స్వీకరించి వెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పండుటాకులకు ఎందుకీ అవస్థ





**- రాత్రి తొమ్మిది గంటలకా పెన్షన్ పంపిణీ...!**
**- పగటివేలలో ఇయాల్సిన పెన్షన్ రాత్రి వేళల్లో ఇయ్యడమెంటి...?**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్28(సూర్యరేఖ) :** అయ్యో రామ అంటున్న పండుటాకులకు ఆసరాగా ఉంటు ప్రతినెల ఉదయం సమయంలో అందించాల్సిన పెన్షన్ డబ్బులను రాత్రి 9 గంటల సమయంలో అందించడం ఏంటని పలువురు వృద్ధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని బాసరేగడి గ్రామంలో వృద్ధాప్య పెన్షన్ కు అర్హులైన వారికి అందించాల్సిన డబ్బులను ఉదయం సమయంలో అందించాల్సిన అధికారులు శనివారం రాత్రి 9 గంటలకు సమయంలో అందజేయడంతో పలువురు వృద్ధులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు వృద్ధులు మాట్లాడుతూ..బుక్కెడు బువ్వ తిని ఇంట్ల పండుకునే మాకు ఈ రాత్రి హరిగోస ఎందుకని,ఇప్పుడు ఇవ్వాల్సిన పెన్షన్ డబ్బులు పొద్దున పూట ఇస్తే ఏమైతది అని నిస్పహాయంగా అన్నారు.రాత్రి సమయాల్లో ఇంట్లో నుండి బయటకు రావాలంటేనే ఇబ్బంది పడే వృద్ధులకు రాత్రి 9 గంటల సమయంలో వృద్ధాప్య పెన్షన్లను అందజేయడంపై వారి పిల్లలు పలువురు విమర్శించారు.ఉదయం సమయంలో అందేయాల్సిన పెన్షన్లను రాత్రి సమయంలో అందజేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇకనైనా వచ్చే నెల నుంచి సరైన సమయానికి ఉదయం సమయంలో అందజేయాలని వారు గుండ్ల పోచంపల్లి పురపాలక సంఘం కమిషనర్ ను కోరారు.



## ఆషాడ మాసం సందర్భంగా నేడు కూచన్ పల్లిలో వన భోజనాలు... సంస్కృతిక కార్యక్రమాలు....



**రామాయంపేట,జూన్28(సూర్య రేఖ)** ఆషాడ మాసం పురస్కరించుకొని మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీ ఆదివారం మెదక్ మండలంలోని కూచన్ పల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో బ్రాహ్మణ కుటుంబ సభ్యుల సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శలాక రాజేశ్వర శర్మ,ప్రధాన కార్యదర్శి కాశీనాథ్ రావు,కోశాధికారి హరి శర్మలు తెలిపారు.జిల్లాలో ఉన్న బ్రహ్మణులంతా వారి కుటుంబ సమేతంగా కలుసుకొని,ఆ ఒక్క రోజు అంత్యక్షరి,సంగీత్,కోలాటాలు,ఆట పాటలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే చదువులో రాష్ట స్థాయి,జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ చాటిన 10 వ తరగతి, ఇంటర్మీడియేట్‌లలో మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు,ఐఐటీ,యన్ఐటి,యంబిబియస్ లలో సీట్లు సాధించిన పిల్లలకు,అలాగే వివిధ కళల్లో కల నైపుణ్యం ఉన్న పిల్లలకు వారి తల్లిదండ్రులకు సంఘం తరపున చిరు సత్కారం చేయనున్నట్లు తెలిపారు. సభ్యులందరూ సంప్రదాయ దుస్తులు ధరించి సమావేశానికి హాజరు కావాలని,కోలాటాలు ఆడే వారు కొలలు తెచ్చుకోవాలనీ సూచించారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివిధ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.జిల్లాలో ఉన్న బ్రాహ్మణ సంఘం సభ్యులందరూ కుటుంబ సమేతంగా సకాలంలో హాజరు కావాలని వారు కోరారు.

## బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన మాజీ కౌన్సిలర్



**బెల్లంపల్లి,జూన్28(సూర్య రేఖ)** బెల్లంపల్లి పట్టణానికి నూతనంగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ ను బెల్లంపల్లి పట్టణ తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్,నాయకులు మర్యాదపూర్వంకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు.ఈ కార్యక్రమంలో 13 వ వార్డు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పోలు శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్లు,పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## గాలివానకు కూలిన విద్యుత్ స్తంభాలను పరిశీలించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి



**మెదక్ టౌన్,జూన్28(సూర్య రేఖ)** హవెలిఘనపూర్ మండలంలోని స్కూల్ తండాలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి 33 కెవి విద్యుత్ లైన్ 9 స్తంభాలు కూలిపోయాయి.ఈ సంఘటన స్థలాన్ని శనివారం నాడు మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి మండల నాయకులతో కలసి పరిశీలించారు.విద్యుత్ ఎస్సీ శంకర్ తో ఫోన్ లో మాట్లాడి స్కూల్ తండా మీదుగా ఉన్న 33 కేవీ విద్యుత్ లైన్ ను వేరే చోటుకు మార్చాలని సూచించారు.విద్యుత్ ఎస్సీ ఆఫీసులోనే ఉండటంతో తాండ వాసులతో కలిసి మెదక్ విద్యుత్ ఎస్సీ కార్యాలయానికి మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి వెళ్లి విద్యుత్ ఎస్సీ శంకర్ కు మెమొరండము ఇచ్చారు.వెంటనే స్పందించిన విద్యుత్ ఎస్సీ శంకర్ సాయంత్రం వరకు 11 కేవీ లైన్ ద్వారా స్కూల్ తండాకు విద్యుత్ సరఫరా అందిస్తామని అన్నారు.వారం రోజుల్లో రోడ్డు వెంట కొత్త లైన్ వేసి నిరంతరం విద్యుత్ పునరుద్ధరణ అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా తాండ ప్రజలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి,విద్యుత్ ఎస్సీ శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.వీరి వెంట జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు లావణ్య రెడ్డి,హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,స్కూల్ తాండ తాజా మాజీ సర్పంచ్ యశోదా రంజా,మాజీ వార్డ్ మెంబర్ లు రవి నాయక్,బాధ్య నాయక్,నాయకులు మ్యాకల సాయిలు,యామి రెడ్డి దాస్,గణేష్ తదితరులు ఉన్నారు.

# ఇల్లీగల్ ఎఫైర్....

## పచ్చని సంసారాల్లో అక్రమ సంబంధాల చిచ్చు..
## దిగజారుతున్న కుటుంబ విలువలు..
## వివాహేతర సంబంధాల మోజు..
## అక్రమ సంబంధాలతో సొంత వారిని కాటికి పంపుతున్న వైనం..







మాయమవుతున్నాడమ్మా మనిషన్నవాడు అంటూ ఓ సినీగేయ రచయిత పాడిన పాటను ప్రస్తుత రోజుల్లో జరుగుతున్న వివాహేతర సంబంధాల చిచ్చు..అనంతరం జరుగుతున్న పరిణామాలకు అన్వయించుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది. క్షణకాలం సంతోషం కోసం వెంపర్లాడితే మొత్తం జీవితం నాశనం చేస్తుంది.రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న,జరిగిన ఘటనలు ఇందుకు నిదర్శనం. పచ్చని సంసారాల్లో వివాహేతర సంబంధాలు చిచ్చు రేపుతున్నాయి.దీంతో కన్నవారికి సొంత ఊరికి చెడ్డపేరు తీసుకొచ్చి చివరికి కటకటాల్లోకి చేరి ఊచలు లెక్కపెట్టాల్సిన పరిస్థితులు దాపురిస్తున్నాయి...టీవీ సీరియల్లు. ఓటీటీలో వచ్చే అడల్ట్ కంటెంట్ ఆలోచనలను పెడదోవ పట్టిస్తున్నాయని అందుకని బీకేర్ ఫుల్ అంటున్నారు మేడ్చల్ పోలీస్ అధికారులు.తమ సంబంధాలకు అడ్డువస్తే సొంతవారైన కనికరం లేకుండా వివాహేతర సంబంధాల మోజులో పడి క్షణికానందం కోసం పరితపించి సొంత మనుషులను సైతం కనికరం లేకుండా కడతేర్చుతున్నారు.తమకు కావాల్సింది దక్కితే సరిపోతుంది అనే ధోరణిలో వ్యవహరిస్తున్నారు. సొంత మనుషులైన ఇతరులైన మాకేం పట్టదు అన్నట్లు వ్యవహరించి తమ సంబంధాలకు అడ్డువస్తే అడ్డు తొలగించుకుంటు చేసిన పాపం పండి కటకటాల పాలవుతున్నారు. ఫలితంగా ఆయా కుటుంబాల్లో విషాదం నెలకొంటుంది.ఇక ఆయా ఘటనలో కుటుంబ పెద్ద మరణించిన జైలుకెళ్లిన ఆ కుటుంబం మాత్రం పెద్ద దిక్కు కోల్పోయి రోడ్డు పాలవుతుంది.క్షణీకానందం కోసం వెంపర్లాడేవారు ఒక్కక్షణం ఆలోచించుకోవాలి. వివాహేతర సంబంధాల జోలికి వెళ్లకుండా తమను తాము నియంత్రించుకోవాలి. జాగ్రత్త పడితే తమను నమ్మిన కుటుంబాలు అండగా ఉండి వారి జీవితాల్లో ఆనందం పంచవచ్చు..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్28 (సూర్యరేఖ)** మాయమవుతున్నాడమ్మా మనిషన్నవాడు అంటూ ఓ సినీగేయ రచయిత పాడిన పాటను ప్రస్తుత రోజుల్లో జరుగుతున్న వివాహేతర సంబంధాల చిచ్చు అనంతరం జరుగుతున్న పరిణామాలకు అన్వయించుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది. క్షణకాలం సంతోషం కోసం వెంపర్లాడితే మొత్తం జీవితమే నాశనం చేస్తుంది.రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఘటనలు ఇందుకు నిదర్శనం..పచ్చని సంసారాల్లో వివాహేతర సంబంధాలు చిచ్చు రేపుతున్నాయి. దీంతో కన్నవారికి సొంత ఊరికి చెడ్డపేరు తీసుకొచ్చి చివరికి కటకటాల్లోకి చేరి ఊచలు లెక్క పెట్టాల్సిన పరిస్థితులు దాపురిస్తున్నాయి. ప్రియుడి మోజులో పడి తమ సంతోషానికి అడ్డు వస్తున్నాడని కన్న తల్లిని కడతీర్చడానికి ఒడిగట్టిన ఘటన జిల్లాలో చోటు చేసుకుంది. ఇలాంటి ఘటనలు జిల్లాలో కొన్ని ఉన్నాయి. టీవీ సీరియల్ లు...ఓటీటీలో వచ్చే అడల్ట్ కంటెంట్ ఆలోచనలను పెడదోవ పట్టి స్తున్నాయని అందుకని బికేర్ ఫుల్ అంటున్నారు పోలీస్ అధికారులు..తమ సంబంధాలకు అడ్డువస్తే సొంతవారైన కనికరం లేకుండా. వివాహేతర సంబంధాల మోజులో పడి క్షణికానందం కోసం పరితపించి సొంత మనుషులను రక్తం పంచుకొని పుట్టిన బిడ్డలను సైతం కనికరం లేకుండా కడతేర్చుతున్నారు. తమకు కావాల్సింది దక్కితే సరిపోతుంది అనే ధోరణిలో వ్యవహరిస్తున్నారు సొంత మనుషులైన ఇతరులైన మాకేం పట్టదు అన్నట్లు వ్యవహరించి తమ సంబంధాలకు అడ్డువస్తే అడ్డు తొలగించుకుంటున్నారు.చేసిన పాపం పండి కటకటాల పాలవుతున్నారు.ఫలితంగా ఆయా కుటుంబాల్లో విషాదం నెలకొంటుంది.ఇక ఆయా ఘటనలో కుటుంబ పెద్ద మరణించిన జైలుకెళ్లిన ఆ కుటుంబం మాత్రం పెద్ద దిక్కు కోల్పోయి రోడ్డు పాలవుతుంది. క్షణీ కానందం కోసం వెంపర్లాడేవారు ఒక్కక్షణం ఆలోచించుకోవాలి వివాహేతర సంబంధాల జోలికి వెళ్లకుండా తమను తాము నియంత్రించుకోవాలి.జాగ్రత్త పడితే తమను నమ్మిన కుటుంబాలు అండగా ఉండి వారి జీవితాల్లో ఆనందం పంచవచ్చు. చక్కని భవిష్యత్తు ఇచ్చి వారికి జీవితాంతం అండగా ఉండే అవకాశం ఉంటుంది.

**-పచ్చని కాపురాల్లో అక్రమ సంబంధాల చిచ్చు...**

భారతదేశం అంటే నీకుటుంబ వ్యవస్థ కుటుంబ విలువలకు పెట్టింది పేరు విదేశీయులు సైతం మన దేశానికి వెలువనిచ్చే అంశంలో కుటుంబ వ్యవస్థకే మొదటి ప్రాధాన్యం దక్కుతుంది అనడం లో అతిశయోక్తి లేదు.ఇలాంటి దేశంలో మారుతున్న ప్రపంచీకరణ సోషల్ మీడియా ఎఫెక్ట్ అరచేతిలో ఇమిడి పోయే ఫోన్లు..అంతరాయం లేకుండా వచ్చే ఇంటర్నెట్ కారణంగా విలువలు సమాధి చేయబడుతున్నాయి.ఇంటర్నెట్లో వచ్చే వాటిని చూడటం వాటి కోసం వెంపర్లాడటం క్షనికానందం కోసం అక్రమ సంబంధాలు పెట్టుకోవడం అవి బయటపడ్డ నాడు భార్యాభర్తల నడుమ గొడవలు మోసం చేస్తున్నారని ప్రతీకారాలు కుట్ర చేయడం... చివరకు కడ తేర్చే వరకు వెళ్లడం వంటి ఘటనలు వెంటవెంటనే జరిగిపోతున్నాయి.ఈ క్రమంలో తమను నమ్మిన కుటుంబాలు ఏమైపోతాయని ఒక్క క్షణం కూడా ఆలోచించడం లేదు.దీంతో కుటుంబ పెద్ద అర్ధాంతరంగా కన్నుమూసిన..కటకటాల పాలైన తమను నమ్మిన కుటుంబం అంతా రోడ్డే పాలవుతుంది.ఫలితంగా కుటుంబం ఎన్నో ఏళ్ళు ఆర్థిక



ఒడిదుడుకులకు గురయ్యే ప్రమాదం ఉంది. దీని కారణంగా కుటుంబంలో చిన్నారులు ఉంటే వారి చదువు భవిష్యత్తుపై ఎంతో ప్రభావం చూపుతుంది.

**-దిగజారుస్తున్న కుటుంబ విలువలు...**

కొన్ని సందర్భాల్లో కుటుంబ పెద్దను కట్టుకున్న భార్య, భర్తను అంత మోదించిన ఘటనలు ప్రస్తుతం రాష్ట్రంలో చాలా చోటు చేసుకున్నాయి. ఇలాంటి ఘటనల్లో ఆ కుటుంబంలో ఉన్న చిన్నారులు అనాధలవుతారని ఆలోచన వారికి లేదు. జీవితాంతం కుటుంబంతో సాఫీగా సాగి భార్యాపిల్లలు, తల్లిదండ్రులు, బంధువులు ఇలా అందరితో కలిసి మీరు తీసుకున్న కొత్త జీవితం నిర్ణయంతో జీవించి పంచుకునే ఆనందం వెలకట్టలేనిది. కుటుంబ వ్యవస్థకు సగటు మంచి ప్రాధాన్యమిచ్చి దానికి కట్టుబడి జీవించిన నాడే ఇలాంటి దారుణాలు క్రమేపి తగ్గుముఖం పడతాయి. మన దేశ ఔన్నత్యం మరింత ఇనుమడింపే చేసి కుటుంబ పాలనపై ఉన్న నమ్మకాన్ని నిలబెడుతుంది. ఇలా జరిగిన ప్రతి సంఘటన వెనుక అక్రమ సంబంధాలే ఎక్కువగా ఉన్నాయి.అయితే కుటుంబ విలువలు దిగజారిపోతూ వివాహేతర సంబంధాల మోజులో పడి పచ్చని సంసారాలు అక్రమ సంబంధాలతో సొంత వారిని కాటికి పంపుతున్న వైనం సమాజంలో అందరినీ కలిసి వేస్తుంది

## అక్రమార్కుల గుండెల్లో దడ పుట్టించిన ఫారెస్ట్ అధికారి శ్రీనివాస్

**జన్నారం,జూన్28(సూర్య రేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇందన్ పెల్లి,జన్నారం,తలపేట్ రేంజ్ పరిధిలో ఫారెస్ట్ రేంజ్ అధికారులు కఠినంగా వ్యవహరించి తమ కర్తవ్యమే ధ్యేయంగా తమ పని తాము చేసుకుంటూ ఏ రాజకీయ నాయకుడికి,గల్లీ లీడర్లకు తలొగ్గకుండా అక్రమ ఇసుక రవాణా,కలప రవాణాను అడ్డుకున్నారు.ఇంజన్ పెల్లి రేంజ్ అధికారి కారం శ్రీనివాస్ ఇంజన్ పెల్లి రేంజ్ లో అధికారికంగా చార్జి చేపట్టినప్పటి నుండి గతంలో ఏ అధికారి చేయనటువంటి ప్రభుత్వ ఆదాయాన్ని అతడు తీసుకువచ్చారు అనడంలో సందేహం లేదు.రాత్రి పగలు తేడా లేకుండా క్రింది స్థాయి అధికారులను నిర్భయంగా తమ కర్తవ్యాలను నిర్వహించేటట్లు చేస్తూ అక్రమ కలప రవాణా ఇసుక రవాణాను అడ్డుకోగలరు.ఆయన హయాంలో ఏ అడవి జంతువు సైతం వేటగాళ్లు వేటాడలేకపోయారు.ఇతని దాటికి తట్టుకోలేక జన్నారం మండలంలోని అన్ని అక్రమంగా నడుస్తున్న సిమెంట్ ఇటుక బట్టీలు మూసుకున్నారంటే ఈ అధికారి ఎంత నిజాయితీగా ప్రవర్తించాడనేది చెప్పకనే తెలుస్తుంది.ఎన్ని రోజుల నుండి ఖాళీగా ఉన్నటువంటి జన్నారం డివిజనల్ ఆఫీసర్ పదవి పూర్తిస్థాయిలో భట్టి కావడం ఇంజన్ పెల్లికి కొత్త రేంజర్ నియమించడంతో మరి వీరు కఠినంగా ప్రవర్తించి అక్రమ ఇసుక కలప రవాణా అటవీ జంతువుల వేటను అడ్డుకుంటారా లేక గల్లి లీడర్లకు అక్రమార్కులకు అండగా ఉంటారా అనే సందేహాలు పలు ఊరిలో రేకెత్తిస్తు న్నాయి.ఏది ఏమైనా కవ్వాల్ టైగర్ జోన్ లో కఠినంగా వ్యవహరిస్తేనే అటవీ సంపదను కాపాడుకోగలమని అధికారులు కఠినంగా వ్యవహరించి ఇంజన్ పెల్లి రేంజర్ కారం శ్రీనివాస్ లాగానే వీరు కూడా అక్రమాలను అడ్డుకోవాలని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనివ్వం

42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు హైదరాబాద్ లక్డీకపూల్‌లోని హోటల్ అశోక్‌లోబిసి కమిషన్ మాజీ చర్మెన్ డా. వకుళాభరణం అధ్యక్షత శనివారం బీసీ అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది వవ సమావీశానికి మాజీ మంత్రి డా. వి. శ్రీనివాస్ గౌడ్, సామాజిక శాస్త్రవేత్త నరగోని, వివిధ రాజకీయ పార్టీ లు, 90 బీసీ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాత మాత్రమే గ్రామ?నగర స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలన్న డిమాండ్‌ను 90 బీసీ కుల సంఘాల ప్రతినిధులు తీర్మానాల రూపంలో సమర్థించారు.ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఖీ. కృష్ణయ్య నేతృత్వం వహించగా, తెలంగాణ బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు అధ్యక్షత వహించారు. వవ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ “బీసీలకు రాజ్యాంగబద్ధంగా హామీ ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరగనివ్వం. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులు ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ ? ఇప్పటివరకు రాష్ట్రపతిని కలిసేందుకు ఒక్క అఖిలపక్ష ప్రతినిధి బృందాన్ని కూడ పంపలేదు. ఇది ప్రభుత్వ వైఖరిపై బీసీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది,” అన్నారు.“ఈ దశలో గవర్నర్ కార్యాలయం తక్షణంగా స్పందించాలి. రాష్ట్రపతికి బిల్లుల సమాచారాన్ని వివరించడంతో పాటు ప్రజల అభిప్రాయాన్ని చేరవేయాలి. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడా హైకోర్టు మార్గదర్శకాలను అనుసరించి ? తగిన డేటా, కమిషన్ నివేదికల తర్వాతే ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావాలని డిమాండ్ చేస్తాం. ప్రభుత్వం మోసం చేస్తే ? మండల కార్యాలయాల వద్ద నిరసనలు చేస్తాం, ఎన్నికల ప్రచారం నిలిపేస్తాం. అవసరమైతే ఎమ్మెల్యేలు ఊర్లలో తిరగలేని పరిస్థితులు తలెత్తుతాయి,” అని హెచ్చరించారు.అనంతరం మాజీ మంత్రి డా. వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ “బీసీ జనాభా రాష్ట్రంలో 50 శాతం మించినా, ప్రాతినిధ్యం లేకుండా కొనసాగుతున్న తీరును ఎదుర్కోవాల్సిన సమయం వచ్చింది. రాజ్యాంగంలోని 243-ఆ(6), 243-ు(6) ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు అమలవ్వాలి. ఇది అధికారమిత్రుల కృప కాదని, న్యాయమైన హక్కని గుర్తించాలి,” అన్నారు. సామాజిక శాస్త్రవేత్త నరగోని మాట్లాడుతూ “బీసీలను స్థానిక ఎన్నికల వ్యవస్థ నుంచి దూరంగా ఉంచడం మాత్రమే కాకుండా ? కోట్లాది ఓటర్ల అభిమతాన్ని తక్కువ చేయడమే. రాష్ట్రంలో మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా ఉన్న బీసీ వర్గాలకు చెందిన నేతలు కూడా మౌనంగా ఉండటం బాధాకరం. ఈప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కారణంగా బీసీలు తీవ్ర ఆగ్రహంలో ఉన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా దీనిని గమనించి తక్షణంగా చర్యలు తీసుకోవాలి, లేదంటే ఇది సామాజిక స్థిరత్వాన్ని దెబ్బతీసే పరిస్థితులకు దారితీయొచ్చు,” అని పేర్కొన్నారు. సభాధ్యక్షుడు డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ హైకోర్టు తీర్పు ప్రకారం కమిషన్ నివేదికలు, గణాంక ఆధారాలు లేకుండా బీసీ రిజర్వేషన్ల అమలు సాధ్యపడదు. అయినా ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టత చూపలేదు. బిల్లులను రాష్ట్రపతికి పంపినట్టు చెప్పి ఎన్నికల ప్రక్రియను ఆలస్యం చేస్తోంది. ఇది పూర్తిగా బీసీల హక్కులపై ఆటపడే చర్య,” అన్నారు.“ఈ పరిస్థితుల్లో బీసీ సంఘాల ప్రతినిధులతో కూడిన బృందం గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించనుంది. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు లిఖితపూర్వకంగా వినతిని అందించి, రిజర్వేషన్ల అమలుపై తక్షణ నిర్ణయం కోరనున్నాం. రాష్ట్రపతిని కలిసేందుకు అఖిలపక్ష బృందాన్ని ఏర్పాటు చేయాలన్న తీర్మానం కూడా ఈ సమావేశంలో ఆమోదించబడింది,” అని స్పష్టం చేశారు.

## పెద్దపల్లి జిల్లాలో లంచం తీసుకుంటు ఏసీబీకి చిక్కిన ఇద్దరు మున్సిపల్ ఉద్యోగులు

**పెద్దపల్లి :** జిల్లా సుల్తానాబాద్ మున్సిపాలిటీలో 5000 లంచం తీసుకుంటూ ఆర్ఐ తోపాటు బిల్ కలెక్టర్ ఏసిబికి చిక్కారు. సుల్తానాబాద్ లో నూతనంగా నిర్మించిన ఇంటికి నెంబర్ ఇచ్చేందుకు 5000 లంచం తీసుకుంటూ రెవెన్యూ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, బిల్ కలెక్టర్ విజయ్ ఏసిబికి పట్టుపడ్డారు. ఏడాదికాలంగా ఇంటి నెంబర్ ఇచ్చేందుకు ఇబ్బందులు గురి చేయడంతో బాధితుడు ఆర్నకొండ ప్రసాద్ ఏసిబిని ఆశ్రయించాడు. దీంతో 5000 రూపాయలు ఔట్సోర్సింగ్ ఉద్యోగి బిల్ కలెక్టర్ విజయ్ ద్వారా ఆర్ఐ వినోద్ స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసి 5000 నగదు సీజ్ చేశారు. ఇంటి నెంబర్ ఇచ్చేందుకు ఏడాది కాలంగా ఇబ్బందులకు గురి చేశారని బాధితుడు ప్రసాద్ తెలిపారు. ఇద్దరిని అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారులు రేపు కోర్టులో హాజరు పరుస్తామని ఏసిపి డిఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు.

## వివాహేతర సంబంధం... వివస్త్రను చేసి దాడి

**వరంగల్ :** వివాహేతర సంబంధాలు ఇద్దరి జీవితాలను కాదు, కొన్ని కుటుంబాలను నాశనం చేస్తున్నాయి. కొన్ని సందర్భాలలో ప్రాణాలు సైతం తీస్తున్న ఘటనలు గత కొన్ని రోజులుగా పెరిగిపోతున్నాయి. ఈ క్రమంలో హనుమకొండ జిల్లాలో సభ్యసమాజం తలదించుకునే ఘటన జరిగింది. వివాహేతర సంబంధం పెట్టుకున్న కారణంగా ఓ మహిళను వివస్త్రను చేసి దాడి చేయడంతో పాటు ప్రైవేట్ భాగాల్లో జీడిపోసి హింసించారు.వివాహేతర సంబంధం పెట్టుకుందన్న కారణంతో వివాహిత పై దాడి చేసి వివస్త్రను చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామంలో ఐదు రోజుల క్రితం ఓ అమానవీయ ఘటన చోటుచేసుకుంది. తన భర్తతో వివాహేతర సంబంధం పెట్టుకున్న ఓ వివాహితను ఆమె బంధువులు చెట్టుకు కట్టేసి కొట్టారు. అంతటితో ఆగకుండా ఆమె వివస్త్రను చేసి దాడి చేశారు. అయినా శాంతించని మహిళ బంధువులు జననాంగాల్లో జీడిపోసి చిత్రహింసలకు గురిచేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దాడి చేసిన వివరాలు సేకరిస్తున్నారు.

# మోడీకి ధర్మచక్రవర్తి బిరుదు

**న్యూఢిల్లీ :** జైన సన్యాసి ఆచార్య శ్రీ 108 విద్యానంద జీ మహారాజ్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి “ధర్మ చక్రవర్తి” బిరుదు ప్రదానం చేశారు. ఈ గౌరవాన్ని ప్రధానమంత్రి మోదీ స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. “నేను దీనికి తగినవాడిని కాదని నేను భావిస్తున్నాను. కానీ సాధువుల నుండి మనం ఏది స్వీకరించినా దానిని ప్రసాదంగా స్వీకరిస్తాం అనేది మన సంస్కృతి. కాబట్టి, నేను ఈ ప్రసాదాన్ని వినయంగా స్వీకరించి మా భారతికి అంకితం చేస్తున్నాను.” అని అన్నారు. ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహారాజ్ కు ఏడాది పొడవునా నిర్వహించే జాతీయ నివాళికి ఈ శతాబ్ది ఉత్సవాలు నాంది పలుకుతాయి. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ఢిల్లీలోని భగవాన్ మహావీర్ అహింసా భారతి ట్రస్ట్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ



కార్యక్రమాలు గౌరవనీయ జైన నాయకుడి ఆధ్యాత్మిక, పండిత వారసత్వాన్ని స్మరించుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఆచార్య విద్యానంద్ జీ జూన్ 28, 1987న ‘ఆచార్య’ బిరుదును పొందారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. “ఇది కేవలం గౌరవం కాదు, జైన సంస్కృతిని సంయమనం, కరుణతో అనుసంధానించే పవిత్ర ధార” అని మోదీ అన్నారు. ఈ వేడుకలను క్రమశిక్షణ, సన్యాసి జీవితాన్ని గుర్తుచేసే వేడుకలుగా అభివర్ణిస్తూ, ప్రధానమంత్రి ఆచార్యకు తన నివాళులర్పించారు. శత జయంతి నివాళిలో భాగంగా ప్రధానమంత్రి మోదీ, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహారాజ్ గౌరవార్థం స్మారక పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అంతకుముందు రోజు ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి షెకావత్ “ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహారాజ్ జీవితం, వారసత్వం” అనే ప్రదర్శనను సందర్శించారు. ఈ ప్రదర్శనలో ఆచార్య ఆధ్యాత్మిక ప్రయాణంలోని కీలక ఘట్టాలను వర్ణించే కుడ్యచిత్రాలు చిత్రాలు ప్రదర్శించారు.

# నిహారిక సినిమా నాయిక..



2024లో విడుదలై విమర్శకుల ప్రశంసలతోపాటు బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్ అయిన చిత్రం 'కమిటీ కుర్రోళ్లు'. యూత్‌తో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించిన ఈ చిత్రం ఇటీవల తెలంగాణ ప్రభుత్వం అందించిన గద్దర్ అవార్డ్సులో జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డుని సొంతం చేసుకుంది. అలాగే చిత్ర దర్శకుడు యదు వంశీకి ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా కూడా అవార్డ్ వచ్చిన విషయం తెలిసిందే. తొలి ప్రయత్నంలోనే అందరినీ మెప్పించిన ఈ సక్సెస్‌ఫుల్ బ్యానర్‌లో ఇప్పుడు రెండో సినిమా సెట్స్ పైకి వెళ్లనుంది. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందనున్న రెండో సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. 'మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్' చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న సంగీత్ శోభన్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. సోలో హీరోగా ఆయన నటిస్తున్న తొలి సినిమా ఇదే. గతంలో నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్సులో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగమయ్యారు. ఈ చిత్రంలో సంగీత్ శోభన్ సరసన హీరోయిన్‌గా నయన్ సారిక నటిస్తుంది. 'ఆరు, క' వంటి సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించిన ఆమె పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ నిర్మించిన జీ5 'హలో వరల్డ్', సోనీ లివ్ 'బెంచ్ లైఫ్' వంటి వెబ్ సిరీస్‌లతో తెలుగుకి పరిచయం అయ్యారు. ఇంకా ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి, గెటప్ శీను, సుఖ్వీందర్ సింగ్, అరుణ భిక్షు తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. నిహారిక కొణిదెల నిర్మిస్తున్న ఈ చిత్రానికి మానస శర్మ కథ అందించగా, మహేష్ ఉప్పల కో రైటర్‌గా స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించారు.

# మహేష్ బాబు సినిమాలో బిగ్ బాస్ బ్యూటీ !



సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో సినిమాలో చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ సినిమా భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో మహేష్ బాబు డిఫరెంట్ లుక్ లో కనిపించనున్నాడు. ఈ సినిమాలో ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే ఈ సినిమాలో మరికొంతమంది స్టార్ హీరోలు కూడా నటిస్తున్నారు. ఈ సినిమాను పాన్ వరల్డ్ మూవీగా తెరకెక్కిస్తున్నాడు రాజమౌళి. ఇదిలా ఉంటే ఇప్పుడు మహేష్ బాబుకు సంబంధించిన వార్త ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. మహేష్ బాబు సినిమాలో బిగ్ బాస్ బ్యూటీ నటించింది. ఆమె ఎవరో తెలుసా.? బిగ్ బాస్ హౌస్ లో తన ఆటతో ఆకట్టుకుంది హాట్ బ్యూటీ అశ్విని. బిగ్ బాస్ హౌస్ లో తన ఆటతో పాటు గ్లామర్ పరంగాను ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది అశ్విని. ఇక ఈ ముద్దుగుమ్మ బిగ్ బాస్ హౌస్ లోకి రాక ముందు ఎక్కువ మందికి తెలియదు. ఆమె పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో నటించింది. సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలోనూ అశ్విని నటించింది. ఆ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఆ సినిమా మరేదో కాదు. సరిలేరు నీకెవ్వరు. మహేష్ బాబు హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో హీరోయిన్ గా రష్మిక నటించింది. అయితే రష్మిక అక్క పాత్రలో అశ్విని నటించింది. రష్మిక పెద్దక్క పాత్రలో హరితేజ నటించగా.. రెండో అక్కగా నటించింది అశ్విని శ్రీ. ఈ సినిమాలో ట్రైన్ ఎపిసోడ్ హైలైట్ అనే చెప్పాలి. ఆ సీన్ లో అశ్విని కనిపిస్తుంది. ఈ విషయాన్నీ చాలా మంది నోటీస్ చేసి ఉండరు. ఇప్పుడు అశ్విని బిగ్ బాస్ పుణ్యమా అని క్రేజ్ తెచ్చుకోవడంతో ఆమె నటించిన సినిమా సీన్స్ సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు నెటిజన్స్. ఇక ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. హాట్ హాట్ ఫోటోలు వీడియోలతో కుర్రకారును కవ్విస్తుంది అశ్విని. ఈ వారం నామినేషన్స్ అశ్విని కూడా ఉంది.

# చెత్తగా నటించావ్.. పోయి మానిటర్‌లో చూస్కోపో అని తిట్టడంతో ఏడ్చేశా..



విమర్శలు అందుకోని సెలబ్రిటీలు ఉండరు. ఏదో ఒక సందర్భంలో, ఏదో ఒక సినిమా రూపంలో వారు విమర్శలపాలవుతూనే ఉంటారు. హీరోయిన్ కీర్తి సురేశ్ కూడా అలా తిట్లు తినే ఇక్కడివరకు వచ్చిందట! ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ఉప్పు కప్పురంబు. సుహాస్ కీలక పాత్ర పోషించిన ఈ మూవీ అమెజాన్ ప్రైమ్‌లో జూలై 4న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో కీర్తి సురేశ్ తనను బాధపెట్టిన ఓ సంఘటనను చెప్పుకొచ్చింది.

**ఇప్పటికీ బాగా గుర్తు**

కీర్తి మాట్లాడుతూ.. ప్రియదర్శన్ సర్ డైరెక్ట్ చేసిన మలయాళ చిత్రం(గీతాంజలి)తో కథానాయికగా నా జర్నీ మొదలైంది. అప్పుడు జరిగిన ఓ సంఘటన నాకు చాలా బాగా గుర్తుంది. ఓ సన్నివేశం షూటింగ్ అయ్యాక.. ఎంత చెత్తగా చేశావో తెలుసా? వెళ్లి మానిటర్ చూసుకోపో అని తిట్టాడు. నాకు కళ్లల్లో నీళ్లు తిరిగాయి. నాకు అది మొదటి సినిమా కావడంతో ఏడ్చేశాను. ఆయన అందరినీ అలానే అనేస్తాడు. ఆయన కూతురు, నటి కళ్యాణి ప్రిదయర్శన్‌ను కూడా అలాగే తిట్టేవాడు.

**అంతదాకా తెచ్చుకోను**

కానీ ఉప్పుకప్పురంబు డైరెక్టర్ అని శశి మాత్రం నటీనటులకు చాలా స్వేచ్ఛ ఇస్తాడు. ఈయన ఆవేశంతో తిట్టేవరకు పరిస్థితులు చేయిదాటిపోనివ్వను. అప్పటికే ఆయన చెప్పిన సీన్‌లో బాగా నటిస్తాను. ఇంకో విషయమేంటంటే.. ఈ డైరెక్టర్ మంచి నటుడు కూడా! చాలామంది డైరెక్టర్లు చెప్తారంతే.. కానీ ఈయన ఎలా యాక్ట్ చేయాలని చేసి చూపిస్తాడు అని కీర్తి సురేశ్ చెప్పుకొచ్చింది. గీతాంజలి చిత్రంతో హీరోయిన్‌గా కెరీర్ మొదలుపెట్టిన కీర్తి సురేశ్.. తెలుగులో నేను శైలజ, నేను లోకల్, మహానటి, రంగ్‌దే, దసరా, సర్కారువారిపాట వంటి పలు చిత్రాల్లో నటించింది. కల్కి 2898 ఏడీ చిత్రంలో ప్రభాస్ వాడే కారుకు వాయిస్ ఓవర్ ఇచ్చింది.



# ఎస్.జె.సూర్య దర్శకత్వంలో 'కిల్లర్'

దాదాపు పది ఏళ్ల విరామం తర్వాత మళ్లీ దర్శకుడిగా రీఎంట్రీ ఇవ్వడానికి ఎస్.జె. సూర్య సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వంలో రూపొందు తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'కిల్లర్'. ఈ చిత్రంలో ఆయన హీరోగానే కాకుండా కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ కూడా సమకూరుస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ గొకులం మూవీస్ (గోకులం గోపాలన్ నేతృత్వంలో) ఎస్‌జె సూర్య సొంత నిర్మాణ సంస్థ ఏంజెల్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తెలుగు, మలయాళ, కన్నడ తదితర భాషలలో విజయవంతమైన చిత్రాలను నిర్మించిన గొకులం మూవీస్ ఈ సినిమాతో తమిళ సినీ రంగంలోకి ఎంట్రీ ఇస్తోంది. ఈ చిత్రానికి సహ నిర్మాతలుగా వి.సి.ప్రవీణ్, బైజు గోపాలన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా కృష్ణమూర్తి వ్యవహరిస్తున్నారు. 'వాలి', 'ఖుషీ', 'న్యూ' వంటి క్లాసిక్ హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించిన ఎస్‌జె సూర్య ఈ సినిమాకు భారీ తారాగణాన్ని తీసుకొస్తున్నారు. అంతే కాదు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఐదు భాషలలో విడుదల కానున్న ఈ చిత్రం శుక్రవారం పూజా కార్యాక్రమాలతో ప్రారంభమైంది. హీరో కార్తీ హాజరై టీమ్‌ని అభినందించారు. 'కిల్లర్ ద్వారా దేశవ్యాప్తంగా ప్రేక్షకుల్ని ఆకట్టుకునే స్థాయి సినిమా ఇవ్వాలనే సంకల్పం మాది. దేశవ్యాప్తంగా ప్రతిభ గల నటులు, సాంకేతిక నిపుణుల భాగస్వామ్యంతో ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయే చిత్రంగా రూపొందించబోతున్నాం' అని నిర్మాతలు తెలిపారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,